


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి : 04 సంచిక : 540 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమాం 02- ఏప్రిల్ , 2025 పేజీలు : 16 వెల రూ.6/



## సన్నబియ్యం సంబరం

-రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన పంపిణీ
-ఉదయం నుంచే బారులు తీరిన లబ్ధిదారులు..
తొలిరోజు బియ్యం తీసుకున్న 8.30 లక్షల మంది
-18 వేల మెట్రిక్ టన్నుల బియ్యం అందజేత.. పలు చోట్ల పాల్గొన్న ప్రజాప్రతినిధులు
-రేషన్ షాపులకు చేరిన లక్ష టన్నుల బియ్యం.. మరో రెండు రోజుల్లో మిగిలిన బియ్యం సరఫరా

హైదరాబాద్/హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 1 : రేషన్ షాపుల్లో సన్నబియ్యం సంబరం మొదలైంది. మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల పలు చోట్ల సన్నబియ్యం పంపిణీ ప్రారంభమైంది. తొలి రోజు 8.30 లక్షల మంది లబ్ధిదారులు సన్నబియ్యం తీసుకున్నారు.




# ఆ భూములు సర్కారువే

-వాటిపై పూర్తి చట్టబద్ధమైన హక్కులు మాకే
-అక్కడ అభివృద్ధితో పెద్దఎత్తున ఉద్యోగ కల్పన
-400 ఎకరాలపై సుదీర్ఘ చర్చలో ప్రభుత్వం స్పష్టీకరణ
-మంత్రులు, పర్యావరణవేత్తలతో ముఖ్యమంత్రి సమీక్ష
-అడవి అనగల అర్హతలన్నీ ఆ భూములకున్నాయి
-యథాతథంగా ఉంచాలి: హెచ్‌సీయూ, పర్యావరణవేత్తలు
-యూనివర్సిటీ ఇంచు భూమినీ ప్రభుత్వం గుంజుకోలేదు
-కొంతమంది కోసం రాష్ట్ర సంపదను తాకట్టు పెట్టం: భట్టి
-బీఆర్ఎస్ హయాంలో ఆ భూములపై కుట్ర: పొంగులేటి
-వర్సిటీ భూములకు టైటిల్ డీడ్ యోచన: శ్రీధర్‌బాబు
-42% ఆమోదం కోసం నేడు ఢిల్లీలో బీసీల గర్జన హాజరు కానున్న రాహుల్, రేవంత్, అఖిలేశ్, కనిమొళి, అసద్
-ఢిల్లీకి చేరుకున్న ముఖ్యమంత్రి, మంత్రులు

హైదరాబాద్, ఏప్రిల్ 1 : కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిపై ప్రతిపక్షాలు, విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్షించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, సీతక్క, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ కోదండరామ్, ప్రొఫెసర్ హరగోపాల్, పర్యావరణవేత్త నర్సింహారెడ్డి, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అధికారులు తదితరులు సమీక్షలో పాల్గొన్నారు.



## కాంగ్రెస్ హామీల అమలేది

-ఇంకెన్నిసార్లు మోసం చేస్తావ్ రేవంత్ : హరీశ్‌రావు
-ప్రియాంకాజీ.. యువతుల స్కూటీలు ఎక్కడ?: కవిత

హైదరాబాద్, ఏప్రిల్ 1 : తేదీలు, గడువులు మారుతున్నాయి తప్ప.. రైతులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేరడం లేదని.. మాటిచ్చి మోసం చేయడం, నాలుక మడతేయడం రేవంత్‌రెడ్డికి అలవాటుగా మారిందని మాజీమంత్రి హరీషరావు ఆరోపించారు. జనవరి 26న, మొన్నటి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనూ మార్చి 31 నాటికి రైతులందరికీ భరోసా డబ్బులు వేస్తామన్నారు.. ఏమైందని మంగళవారం 'ఎక్స్' వేదికగా ఆయన ప్రశ్నించారు. రైతులను ఇంకెన్నిసార్లు మోసం చేస్తావు రేవంత్‌రెడ్డీ..? దసరాకిస్తామని ఇవ్వలేదు. సంక్రాంతికీ ఇవ్వలేదు.. ఉగాదికి ఇస్తామని ఊరించి రైతులను ఉసూరుమనిపించావని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి మాటలు నమ్మి ఉగాది వేళ ఆశగా ఎదురుచూసిన రైతులకు చేదు అనుభవమే ఎదురైందని పేర్కొన్నారు. రుణమాఫీని వంచనగా మార్చారని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అడుగు ముందుకు పడటం లేదని అన్నారు. కాగా, ఎన్నికల సమయంలో ఆడబిడ్డలను ఆకర్షించే హామీలిచ్చి అధికారం చేపట్టారు.. స్వయంగా మీరే స్కూటీలిస్తామన్నారు. 15 నెలలు గడిచినా.. ఇప్పటికీ ఇవ్వలేదు.. ప్రియాంకాజీ.. తెలంగాణ యువతుల స్కూటీలు ఎక్కడ? అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. ఈమేరకు స్కూటీ మీనియేచర్‌ని పట్టుకున్న ఘిబ్లీ ఇమేజ్‌ను మంగళవారం ఆమె ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పోస్ట్ చేశారు.



## ఇది చరిత్రలో నిలిచే పథకం

- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్లగొండ, ప్రతినిధి : సన్న బియ్యం పథకం నిరుపేదల ఆత్మగౌరవ పథకమని, చరిత్రలో నిలిచిపోయే పథకామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.



## డబుల్ బెంబేలు

-డబుల్ ఇళ్ల నిర్మాణంపై చేతులెత్తేస్తున్న కాంట్రాక్టర్లు
-నిధుల విడుదల లేనే లేదు
-లెక్కలు తేల్చాలని జీహెచ్‌ఎంసీకి కాంట్రాక్టర్ల లేఖలు
-అసంపూర్తి పనులకు 3 వేల కోట్లు కావాలి
-రెండేళ్లుగా అరకొరగా నిధుల విడుదల

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 1 : డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణంపై కాంట్రాక్టర్లు చేతులెత్తేస్తున్నారు.. అరకొర మినహా రెండేళ్లుగా నిధులు రాకపోవడం.. బకాయిలు చెల్లించకపోవడంతో కొన్ని కాంట్రాక్టు సంస్థలు పనులు మానేశాయి. అప్పులు తెస్తూ ఇళ్లు కట్టడం తమ వల్ల కాదని.. ఇప్పటిదాకా చేసిన పనులకు సంబంధించిన లెక్కలు తేల్చి..

## ఏపీలో బర్డ్‌ఫ్లూతో రెండేళ్ల చిన్నారి మృతి

-నరసరావుపేట పట్టణంలో ఘటన
-అనారోగ్యం కారణంగా గత నెలలో
-మంగళగిరి ఎయిమ్స్‌లో చిన్నారి చేరిక
-చికిత్స పొందుతూ మృత్యువాత
-శాంపిల్స్‌ను పరీక్షించి బర్డ్‌ఫ్లూగా
-నిర్ధారించిన వైద్య అధికారులు

గుంటూరు మెడికల్, ఏప్రిల్ 1: రాష్ట్రంలో బర్డ్‌ఫ్లూ వైరస్ మళ్లీ కలకలం రేపింది. ఉమ్మడి గుంటూరు జిల్లా నరసరావుపేటలో బర్డ్‌ఫ్లూ (ఏవియన్ ఇన్‌ఫ్లూయెంజా/హెచ్5ఎన్1) మరణం





నమోదైంది. పట్టణంలోని బాలయ్య నగర్‌కు చెందిన పెండ్యాల జ్యోతి అనే రెండేళ్ల చిన్నారి బర్డ్‌ఫ్లూతో చనిపోయినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారులు మంగళవారం ధ్రువీకరించారు. గత నెలలో చిన్నారి అనారోగ్యానికి గురికావడంతో కుటుంబసభ్యులు ఆమెను చికిత్స కోసం మంగళగిరిలోని ఎయిమ్స్‌లో చేర్పించారు.

## సన్నాలకు రైతులు సై

-ఈ ఖరీఫ్‌లో 50 లక్షల ఎకరాలు దాటే అవకాశం
-సన్నాల సాగుకు రైతుల ఆసక్తి
-బోనస్‌తో పెరిగిన సన్న ధాన్యం ధరలు
-సన్నబియ్యం పంపిణీతో మరింత ధీమా

హైదరాబాద్, ఏప్రిల్ 1: అన్నదాతలు సన్నాల సాగుకు సై అంటున్నారు. ఇంతకాలం దొడ్డురకాలకు, సన్నరకాలకు ఒకే కనీస మద్దతు ధర ఉండటంతో గిట్టుబాటు కాదని భావించిన రైతులు...



# ఆ భూములు సర్కారువే

-వాటిపై పూర్తి చట్టబద్ధమైన హక్కులు మాకే

-అక్కడ అభివృద్ధితో పెద్దఎత్తున ఉద్యోగ కల్పన

-400 ఎకరాలపై సుదీర్ఘ చర్చలో ప్రభుత్వం స్పష్టీకరణ

-మంత్రులు, పర్యావరణవేత్తలతో ముఖ్యమంత్రి సమీక్ష

-అడవి అనగల అర్హతలన్నీ ఆ భూములకున్నాయి

-యథాతథంగా ఉంచాలి: హెచ్‌సీయూ, పర్యావరణవేత్తలు

-యూనివర్సిటీ ఇంచు భూమినీ ప్రభుత్వం గుంజుకోలేదు

-కొంతమంది కోసం రాష్ట్ర సంపదను తాకట్టు పెట్టం: భట్టి

-బీఆర్ఎస్ హయాంలో ఆ భూములపై కుట్ర: పొంగులేటి

-వర్సిటీ భూములకు టైటిల్ డీడ్ యోచన: శ్రీధర్‌బాబు

## -42% ఆమోదం కోసం నేడు ఢిల్లీలో బీసీల గర్జన హాజరు కానున్న రాహుల్, రేవంత్, అఖిలేశ్, కనిమొళి, అసద్

## -ఢిల్లీకి చేరుకున్న ముఖ్యమంత్రి, మంత్రులు

హైదరాబాద్, ఏప్రిల్ 1 : కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిపై ప్రతిపక్షాలు, విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్షించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, సీతక్క, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ కోదండరామ్, ప్రొఫెసర్ హరగోపాల్, పర్యావరణవేత్త నర్సింహారెడ్డి, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అధికారులు తదితరులు సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివాదానికి కారణమైన భూమిపై కూలంకషంగా చర్చ జరిగింది. అటు ప్రభుత్వం, ఇటు హెచ్‌సీయూ అధికారులు భూమికి సంబంధించి తమ వద్ద ఉన్న రికార్డులు, పత్రాల ఆధారంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆ భూమిపై పూర్తి హక్కులు తమకే ఉన్నాయని ప్రభుత్వం వాదనలు వినిపించింది. అక్కడ అభివృద్ధి పనులు చేపడితే ఉద్యోగ కల్పనకు పెద్దఎత్తున అవకాశాలు ఉంటాయని స్పష్టం చేసినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. మరోవైపు, అడవి అనగల అన్ని అర్హతలు ఆ ప్రాంతానికి ఉన్నాయని, ప్రస్తుతం ఉన్నట్లుగానే ఆ స్థలాన్ని ఉండనివ్వాలని హెచ్‌సీయూ అధికారులు, పర్యావరణవేత్తలు ప్రభుత్వానికి సూచించారు. అయితే, భూమిపై పూర్తి హక్కులు తమకే ఉన్నాయనే విషయాన్ని స్పష్టం చేసిన ప్రభుత్వం.. తమ అభీష్టం మేరకే ముందుకు వెళతామన్న విషయమై ఎలాంటి స్పష్టమైన నిర్ణయం వెలువర్చలేదు. అన్ని అంశాల్ని పరిగణనలోకి తీసుకుని తదుపరి అడుగు వేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. గత రెండు రోజులుగా ఈ భూమికి సంబంధించి ఆందోళనలు, ప్రతిపక్షాల విమర్శల నేపథ్యంలో ఈ సమావేశం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. సమావేశంలో చర్చించిన అంశాల ఆధారంగా ప్రభుత్వం తదుపరి చర్యలు చేపట్టనుంది.

## వర్ధన్నపేట బస్టాండ్లో గంజాయి పట్టుకున్న పోలీసులు




**అక్షర విజేత వర్ధన్నపేట**

వర్ధన్నపేట మండలంలో ఉదయం 8 గంటలకు నమ్మదగిన సమాచారం మేరకు వర్ధన్నపేట పోలీసు వారు వర్ధన్నపేట బస్టాండ్ పక్కనగల ఎస్బిఐ బ్యాంకు ముందు ఇద్దరు గంజాయి రవాణా చేస్తున్న నేరస్తులైన సామ్సంగ్ దళ బెహరా తండ్రి ఇసాక్ దళ బెహరా వయసు: 33 సంవత్సరాలు కులం: ఆదివాసి, వృత్తి: వ్యవసాయం గ్రామం జ్యోతి నగర్, సుర డా, గంజాం జిల్లా, ఒడిస్సా రాష్ట్రం ఏ2) మార్తో రహే తో భర్త గిరిజన్ వయసు :40 సంవత్సరాలు, కులం: ఆదివాసి, వృత్తి : వ్యవసాయం గ్రామం జ్యోతి నగర్, సురడ, గంజాం జిల్లా, ఒడిస్సా రాష్ట్రం అను ఇద్దరూ వారికి తెలిసిన గంజాయి వ్యాపారం చేస్తున్న సయోని ఆమె ద్వారా గంజాయి రవాణా చేయుటకు ఒప్పందం చేసుకొని ఆమె ఇచ్చిన గంజాయిని తీసుకొని ఒడిస్సా రాష్ట్రంలోని చత్రపూర్ వద్ద తేదీ28/03/205 రోజున రాత్రి08:00 గంటలకు పూరి టు తిరుపతి వెళ్ళు రైలు ఎక్కి తేదీ29.03.2025 రోజున మధ్యాహ్నం రెండు గంటలకు విజయవాడ వద్ద ట్రైన్ దిగి మరల04:00 గంటలకు విజయవాడ నుండి అహ్మదాబాద్ వెళ్ళు నవజీవన్ ఎక్స్ప్రెస్ ఎక్కి సూరత్ వెళుచుండగా అందాల రాత్రి 08:00 గంటలకు వరంగల్ రైల్వే స్టేషన్ కు చేరుకొనగా అచట పోలీసులు బోగీలు చెక్ చేయుచున్నది చూసి నేరస్తులు ఇద్దరు వద్ద గల గంజాయి ఉన్న బ్యాగులను తీసుకొని ట్రైన్ దిగి వెనుక ద్వారం గుండా బయటకు వెళ్లి పక్కనే గల బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో రోజు రాత్రి ఉండి తెల్లవారి అనగా 30.03.2025 రోజున ఉదయం10:00 గంటలకు అలా సూరత్ వెళ్ళుటకు వరంగల్ రైల్వే స్టేషన్ కి వెళ్లగా ఇక్కడ పోలీసులు కనపడక మరల తిరిగి బస్టాండ్ కి వచ్చి ఆరోజు మొత్తం అక్కడే ఉండి తేదీ31.03.205 రోజున ఒక ఆటో ఎక్కి అంత దూరం వెళ్లి ఎవరూ లేని ప్రదేశంలో ఆటో దిగి రోజు మొత్తం అక్కడే ఉండి తేదీ01.04.2025 రోజున తిరిగి సూరత్ వెళ్ళుటకు వరంగల్ రైల్వే స్టేషన్ దారి కొరకు మెయిన్ రోడ్డుకి రాగా వారు దగ్గర్లోనే వర్ధన్నపేట బస్టాండ్ ఉన్నదని చెప్పగా మేము బస్టాండ్ పక్కన కల ఎస్బిఐ బ్యాంకు ముందు బస్సు కోసం ఎదురుచూస్తుండగా మేము వెళ్లి పట్టుకున్నాం వారి వద్ద 32.750 కేజీల రెండు గంజాయిని స్వాధీనం చేసుకున్నాం. దాని విలువ అందాద 16,37,500/- కలదు. ఇద్దరు నేరస్థులను రిమాండ్కు తరలించనైనది.




# సన్నబియ్యం సంబరం

-రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన పంపిణీ

-ఉదయం నుంచే బారులు తీరిన లబ్ధిదారులు..

తొలిరోజు బియ్యం తీసుకున్న 8.30 లక్షల మంది

-18 వేల మెట్రిక్ టన్నుల బియ్యం అందజేత.. పలు చోట్ల పాల్గొన్న ప్రజాప్రతినిధులు

-రేషన్ షాపులకు చేరిన లక్ష టన్నుల బియ్యం.. మరో రెండు రోజుల్లో మిగిలిన బియ్యం సరఫరా

హైదరాబాద్/హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 1 : రేషన్ షాపుల్లో సన్నబియ్యం సంబరం మొదలైంది. మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల పలు చోట్ల సన్నబియ్యం పంపిణీ ప్రారంభమైంది. తొలి రోజు 8.30 లక్షల మంది లబ్ధిదారులు సన్నబియ్యం తీసుకున్నారు. 18 వేల మెట్రిక్ టన్నుల బియ్యం మొదటి రోజు పంపిణీ జరిగినట్లు పౌరసరఫరాల శాఖ అధికారులు తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు పలుచోట్ల బియ్యం పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కొత్త పథకం కావడంతో చాలా చోట్ల ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు తమ నియోజకవర్గాల పరిధిలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. దీంతో అన్ని మండలాల్లో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించాలని, మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలతో చర్చించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఈ మేరకు సచివాలయం నుంచి కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో ఆమె టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. బియ్యం నాణ్యత, పరిమాణం విషయంలో ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలన్నారు.

## సన్నాలకు రైతులు సై

-ఈ ఖరీఫ్‌లో 50 లక్షల ఎకరాలు దాటే అవకాశం

-సన్నాల సాగుకు రైతుల ఆసక్తి

-బోనస్‌తో పెరిగిన సన్న ధాన్యం ధరలు

-సన్నబియ్యం పంపిణీతో మరింత ధీమా

హైదరాబాద్, ఏప్రిల్ 1: అన్నదాతలు సన్నాల సాగుకు సై అంటున్నారు. ఇంతకాలం దొడ్డురకాలకు, సన్నరకాలకు ఒకే కనీస మద్దతు ధర ఉండటంతో గిట్టుబాటు కాదని భావించిన రైతులు... బోనస్ పథకం అమలులోకి రావటంతో సన్నాల సాగుపై ఆసక్తి చూపుతున్నారు. రాష్ట్రంలో సన్నబియ్యం పంపిణీ పథకం కూడా ప్రారంభం కావటంతో రైతులకు మరింత ధీమా వచ్చింది. వచ్చే వానాకాలంలో వరి సాగులో 80 శాతం వరకు సన్నాలే సాగవుతాయని, సన్నరకాల సాగు విస్తీర్ణం 50 లక్షల ఎకరాలు దాటే అవకాశం ఉన్నట్లు వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు అంచనా వేస్తున్నారు. 2023-24 వానాకాలంలో 25 లక్షల ఎకరాలు, యాసంగిలో 14 లక్షల ఎకరాల్లో సన్నరకాలు సాగయ్యాయి. 2024-25 సంవత్సరానికి వచ్చేసరికి ఈ సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. వానాకాలంలో 40.55 లక్షల ఎకరాలు, యాసంగిలో 22.68 లక్షల ఎకరాల్లో సన్నరకాలు సాగు చేశారు. 2024-25 వానాకాలంలో మొత్తం వరి సాగు విస్తీర్ణం 65.50 లక్షల ఎకరాలు కాగా... ఇందులో 62 శాతం విస్తీర్ణంలో సన్నాలు సాగయ్యాయి. ఇక యాసంగిలో వరి సాగు విస్తీర్ణం 56.69 లక్షల ఎకరాలు కాగా 40 శాతం విస్తీర్ణంలో సన్నాలు సాగు చేశారు. వచ్చే వానాకాలంలో (2025-26) వరి సాగు విస్తీర్ణం 67 లక్షల ఎకరాలు ఉంటుందని... ఇందులో సన్నాల విస్తీర్ణం 50 లక్షల ఎకరాలు దాటుతుందని వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు.రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బోనస్ పథకాన్ని అమలులోకి తీసుకొచ్చింది. సన్నరకాలకు కనీస మద్దతు ధరపై క్వింటాలుకు అదనంగా రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ.2,300 ఉండగా దానికి రూ.500 కలపడంతో రూ.2,800కు చేరింది. దీంతో బహిరంగ మార్కెట్లో ధరలు కూడా ఒక్కసారిగా పెరిగాయి. గత వానాకాలం సీజన్‌లో జైశ్రీరాం లాంటి డిమాండ్ ఉన్న ధాన్యాన్ని రైతులు క్వింటాలుకు రూ.3 వేల చొప్పున విక్రయించారు. వానాకాలంలో గిట్టుబాటు కావటం, బోనస్ పథకం కొనసాగుతుందని ప్రభుత్వం ప్రకటించటంతో రైతులు యాసంగిలో కూడా సన్నాల విస్తీర్ణం పెంచారు. 2023- 24 యాసంగితో పోలిస్తే 2024- 25 యాసంగిలో సన్నాల సాగు విస్తీర్ణం సుమారు 9 లక్షల ఎకరాలు పెరిగింది. ఈ క్రమంలో వచ్చే ఖరీఫ్‌లో సన్నాల విస్తీర్ణం మరింత పెరిగే అవకాశాలున్నాయి.

# డబుల్ బెంబేలు

-డబుల్ ఇళ్ల నిర్మాణంపై చేతులెత్తేస్తున్న కాంట్రాక్టర్లు

-నిధుల విడుదల లేనే లేదు

-లెక్కలు తేల్చాలని జీహెచ్‌ఎంసీకి కాంట్రాక్టర్ల లేఖలు

-అసంపూర్తి పనులకు 3 వేల కోట్లు కావాలి

-రెండేళ్లుగా అరకొరగా నిధుల విడుదల

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 1 : డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణంపై కాంట్రాక్టర్లు చేతులెత్తేస్తున్నారు.. అరకొర మినహా రెండేళ్లుగా నిధులు రాకపోవడం.. బకాయిలు చెల్లించకపోవడంతో కొన్ని కాంట్రాక్టు సంస్థలు పనులు మానేశాయి. అప్పులు తెస్తూ ఇళ్ల కట్టడం తమ వల్ల కాదని.. ఇప్పటిదాకా చేసిన పనులకు సంబంధించిన లెక్కలు తేల్చి.. పేరుకుపోయిన బకాయిలు ఇవ్వాలంటూ జీహెచ్‌ఎంసీ అధికారులకు కాంట్రాక్టర్లు విజ్ఞప్తిచేస్తున్నారు. ఇప్పటికే దాదాపు పది మంది కాంట్రాక్టర్లు అధికారులకు లేఖలు అందజేసినట్లు సమాచారం. బీఆర్ఎస్ హయాంలో గ్రేటర్ పరిధిలో రూ.9,714.59 కోట్లతో లక్ష రెండు పడకల ఇళ్లు నిర్మించాలని నిర్ణయించారు. 97 వేలకుపైగా. ఇళ్ల నిర్మాణం ప్రారంభించగా 69 వేలకుపైగా పూర్తయ్యాయి. వీటిలో సుమారు 65 వేల ఇళ్లు లబ్ధిదారులకు కేటాయించారు. మరో 28 వేల ఇళ్ల నిర్మాణం వివిధ దశల్లో ఉంది. 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు నిలిచిపోయిన పనులు చాలాచోట్ల తిరిగి ప్రారంభం కాలేదు. రూ.200 కోట్లకుపైగా బకాయిలు పెండింగ్‌లో ఉన్నట్టు జీహెచ్‌ఎంసీ వర్గాలు చెబుతున్నాయి. పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడం.. నిధుల విడుదల నిలిచిపోవడంతో ఇళ్ల నిర్మాణంలో అయోమయం నెలకొంది.

### రూ.3 వేల కోట్లకుపైగా...

డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి గ్రేటర్‌తోపాటు శివార్లలోని 109 ప్రాంతాలు గుర్తించారు. జీ ప్లస్ త్రీ,, స్టిల్ట్ ప్లస్ 5, 9, 10, 11 అంతస్తులుగా భవనాలు నిర్మించారు. ఒక్కో ఇంటికి అంతస్తులను బట్టి రూ.7.5, రూ.8.5, రూ.8.65 లక్షలు ఖర్చవుతుందని అంచనా వేశారు. కేంద్ర ప్రభుత్వం ఇంటికి రూ.1.5 లక్షల చొప్పున ఇవ్వనుండగా.. మిగతా వ్యయం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోంది. పూర్తయి కేటాయింపునకు సిద్ధంగా మరో 4,600 ఇళ్లు ఉన్నాయి. వివిధ దశల్లో ఉన్న 28 వేల ఇళ్ల నిర్మాణానికి రూ.2823.49 కోట్లు అవసరం అని అంచనా వేశారు. 2016, 17 సంవత్సరాల్లో జరిగిన అగ్రిమెంట్లు కావడంతో అప్పటి స్టాండర్డ్ షెడ్యూల్ ఆఫ్ రేట్స్ (ఎస్ఎసఆర్) ప్రకారం ప్రతిపాదనలు రూపొందించారు. ప్రస్తుత ధరల ప్రకారం రూ.3000 కోట్లకుపైగా అవసరం అని ఓ అధికారి తెలిపారు. కాంట్రాక్టర్ల లేఖల నేపథ్యంలో విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఒకవేళ కాంట్రాక్ట్ ఏజెన్సీలు తప్పుకొంటే అసంపూర్తిపనులకు సంబంధించి తిరిగి ప్రతిపాదనలు రూపొందించి టెండర్ ప్రకటిస్తామని చెప్పారు. పనులు చేసినట్టు జీహెచ్‌ఎంసీ ఇచ్చే ఎక్స్‌పీరియన్స్ సర్టిఫికెట్ కావాలనుకునే సంస్థలు మినహా ఇతర ఏజెన్సీలు పనుల నుండి తప్పుకుంటున్నట్టు సమాచారం.

### కేటాయించిన ఇళ్లలో..

గతంలో లబ్ధిదారులకు కేటాయించిన ఇళ్లలో కనీస వసతులు లేవు. విద్యుత్తు, తాగునీరు, డ్రైనేజీ సదుపాయాలు లేకపోవడంతో 70 శాతం ఇళ్లలోకి లబ్ధిదారులు వెళ్లలేదు. చోరీకి గురైన నల్లాలు, విద్యుత్తు వైర్లు తిరిగి అమర్చడంతోపాటు.. పాడైన లిఫ్టులు, మోటార్లను మరమ్మతు చేస్తున్నారు. ఇందుకోసం రూ.100 కోట్లు వెచ్చిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు హడావిడిగా లబ్ధిదారుల ఎంపిక జరగ్గా... వసతుల విషయాన్ని అప్పట్లో పట్టించుకోలేదు. ఆ ఇళ్లలో ఉండలేమంటూ కొందరు ఇప్పటికే అమ్ముకోవడం గమనార్హం.

# ఇది చరిత్రలో నిలిచే పథకం

- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నల్లగొండ, ప్రతినిధి : సన్న బియ్యం పథకం నిరుపేదల ఆత్మగౌరవ పథకమని, చరిత్రలో నిలిచిపోయే పథకామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా కనగల్ మండలం జి .ఎడవల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలో నాలుగు కోట్ల 63 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పేదలు సైతం పెద్దల మాదిరిగానే సన్న బియ్యం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చిందని తెలిపారు.

### పదేళ్లలో ఒక్క రేషన్‌కార్డు ఇవ్వలేదు

గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, తమ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులకు 20 లక్షల మందిని పేర్లు చేర్పించిందన్నారు. రూ. మూడు కోట్ల పది లక్షల మందికి సన్నబియ్యాన్ని ఇవ్వనున్నామని తెలిపారు. రూ. 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వనున్నామని చెప్పారు. కనగల్ మండలంలో 20 ఏళ్ల కింద ఒక్కొక్కటి లక్ష రూపాయలతో తాను 500 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని ,ఇప్పుడు మళ్లీ ఐదు లక్షలతో ఇల్లు కట్టిస్తామని చెప్పారు. ఉచిత బస్సు, రైతు బీమా, రైతు భరోసా, ఎల్పిజి కనెక్షన్ లను తమ ప్రభుత్వం ఇవ్వడం జరిగిందన్నారు. ఉచిత బస్సు సౌకర్యం కోసం ఇప్పటివరకు 4000 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు.

### దక్షిణ తెలంగాణను ఎండబెట్టింది%ా

%గత ప్రభుత్వం దక్షిణ తెలంగాణను ఎండబెట్టి ఆంధ్రకు నీళ్లు తీసుకెళ్లిందని, ఎస్ఎల్‌బీసీని పట్టించుకోలేదని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 4518 కోట్లు బడ్జెట్లో కేటాయించామని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ మిషన్ చెడిపోతే అమెరికా నుండి తెప్పించి బాగు చేయించి పనులు మొదలుపెట్టినప్పటికీ దురదృష్టవశాత్తు అటు వైపు నుండి టన్నెల్ కూలిపోవడం వల్ల పనులు ఆగిపోయాయని అన్నారు. సంవత్సరంలోగా టన్నెల్ పూర్తి చేస్తామని తెలిపారు. కనగల్ మండలంలో 80 కోట్ల రూపాయలతో రోడ్ల పనులు చేపట్టడం జరిగిందన్నారు. జి ఎడవెల్లి చెరువు అలుగు గండి మరమ్మతుకు కోటి 30 లక్షల రూపాయలను మంజూరు చేశామని, వారం రోజుల్లో పనులు ప్రారంభిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గౌడ్, అనూప్ రెడ్డి , నల్గొండ ఆర్డీవోపై. అశోక్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి, డిసిఓ పత్యా నాయక్,, పంచాయతీరాజ్ ఈ ఈ గిరిధర్, తదితరులు పాల్గొన్నారు .

## ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నందు కార్బైడ్ రహిత మామిడిపండ్ల మేళా

-ప్రారంభించిన నగర మేయర్ పూనుకొల్లు నీరజ



**అక్షర విజేత ఖమ్మం:**

గత 13 సంవత్సరాల అనుభవంతో ఆదర్శ రైతు లక్ష్మణ్ నాయక్ కార్బైడ్ రహిత మామిడి పండ్లను ఖమ్మం ప్రజలకు అందిస్తూ వస్తున్నారు. ఈ సీజన్కు మామిడిపండ్ల కొరత చాలా ఎక్కువగా ఉందని పంటసరిగా దిగుమతి కాలేదని అన్ని రకాల మామిడి పండ్లను ఖమ్మం నగర ప్రజలకు అందుబాటులోకి సకాలంలో అందిస్తానని ఆదర్శ రైతు బానోతు లక్ష్మణ్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాలపు వెంకటరమణ మరియు ఆర్టికల్చర్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ యువ నేతల ముందస్తు అరెస్ట్.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూముల్లో జరుగుతున్న పర్యావరణ విధ్వంసానికి వ్యతిరేకంగా, యూనివర్సిటీ విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో, వారికి మద్దతుగా వెళ్తారేమోనన్న అనుమానంతో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి, యువజన విభాగం నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అరెస్ట్ అయినా వారిలో బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు జెర్కొని రాజు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షులు నిట్టు జగదీష్, టిఆర్ఎస్వి మున్సిపాలిటీ అధ్యక్షులు మడుపు శివసాయి, మున్సిపాలిటీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కాండ్రు మహేష్, సొప్పరి కరుణాకర్, యాచారం సురేష్ లను అరెస్ట్ చేసి ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ కి తరలించారు.

## దేశంలోనే ప్రధమంగా పేదలకు సన్న బియ్యం పంపిణీ.

**-ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిచడమే ప్రజా ప్రభుత్వం ఉద్దేశం.**

**-ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్.**



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

తులేకలాన్ లో సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ఇబ్రహీంపట్నం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్ ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం తులేకలాన్ (పెత్తుల్ల) గ్రామంలో రేషన్ షాప్ వద్ద లబ్ధిదారులకు ప్రజా ప్రభుత్వం అందించిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఇబ్రహీంపట్నం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్ ప్రారంభించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టడం గర్వించదగ్గ విషయమన్నారు. పేద ప్రజలు గుండె చప్పుడు మన ప్రజా ప్రభుత్వం అన్నారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిచడమే మన ప్రభుత్వం ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రేషన్ డీలర్ కోడూరి శ్రీశైలం, కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు దాచాపల్లి సాయి, పెండైలా గణేష్, కోడూరి మహేష్ గ్రామ పెద్దలు గజ్జల సామెల్ చింతకింది రాజు, మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించిన తహశీల్దార్ నాగరాజు





అక్షర విజేత నర్సింహులపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని చౌక ధరల దుకాణం నంబర్(3) ద్వారా సన్న బియ్యం కార్యక్రమాన్ని మంగళవారం రోజున తహశీల్దార్ నాగరాజు రిబ్బన్ కట్ చేసి పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు, తహశీల్దార్ వినియోగదారులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఇన్ని రోజులుగా ప్రభుత్వం పంపిణీ చేసిన దొడ్డు బియ్యం బీదవారు సైతం తినకపోవడం, వలన వినియోగదారులు వ్యాపారస్తులకు అమ్మడం వలన వ్యాపారస్తులు లాభపడ్డారని, ప్రభుత్వం అందించే ఉచిత బియ్యం పక్కదారి పట్టకుండా, ప్రతి ఒక్కరికి పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం మార్చి 30 వ తారీఖున రాష్ట్రవ్యాప్తంగా సన్న బియ్యం కార్యక్రమం ప్రారంభించారని, అర్హులైన ప్రతి ఒక్కరికి 6 కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తుందని ప్రతి ఒక్కరూ సన్న బియ్యం చౌక ధరల దుకాణం ద్వారా తీసుకోవాలని తెలియజేశారు. రేషన్ బియ్యం తీసుకోవడంలో ఏమైనా సమస్యలు ఉత్పన్నం అయితే, స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గాని టోల్ ఫ్రీ నెంబర్ 1 8 0 0 -4250-0333 కు, ఫిర్యాదు చేయగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.డీ.వో,కిన్నెర యాకయ్య, నాయబ్ తహశీల్దార్ జరుపుల సుధాకర్ నాయక్, పంచాయతి కార్యదర్శి, కొచ్చర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల పార్టీఅధ్యక్షులు జినుకల రమేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీప్రధాన కార్యదర్శి బొబ్బ సోమిరెడ్డి, గ్రామ శాఖ పార్టీ అధ్యక్షులు కడుదుల రామకృష్ణ, సీనియర్ నాయకులు అల్వాల శ్రీనివాస్, ఏరనాగి వెంకన్న, మండల నాయకులు కాసయాకన్నా, యూత్ కాంగ్రెస్ నాయకులు దోమల యాదగిరి, ఎర్ర రవి, దూరు యాకయ్య, కొంపెల్లి యాకయ్య, డీలర్ గుండాల బిక్షం, దేవయ్య,రేషన్ వినియోగదారులు మొదలగు వారు పాల్గొన్నారు

# ఏప్రిల్ 14 వరకు రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల గడువు పొడిగింపు

**-రాజీవ్ యువ వికాసం పథకంపై ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్, ముజామిలా?న్.**

అక్షర విజేత ఖమ్మం:

రాజీవ్ యువ వికాసం పథకం క్రింద దరఖాస్తు చేసుకునేందుకు ఏప్రిల్ 14 వరకు గడువు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగ యువతపై పెద్ద మొత్తంలో ప్రభుత్వం నిధులు ఖర్చు చేస్తూ రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశ పెట్టిందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ యువకులకు సంబంధిత కార్పొరేషన్ల ద్వారా 100 శాతం సబ్సిడీ పై 50 వేల యూనిట్, 90 శాతం సబ్సిడీ పై లక్ష రూపాయల యూనిట్, 80 శాతం సబ్సిడీతో 2 లక్షల రూపాయల యూనిట్, 70 శాతం సబ్సిడీతో 4 లక్షల వరకు యూనిట్ లను యువకులు ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వ సహకారం అందిస్తుందని అన్నారు. చిన్న నీటి పారుదల రంగంలో యూనిట్ ఏర్పాటు చేసుకునే వారికి 100 శాతం సబ్సిడీ, దుర్బల సమూహాలకు లక్ష రూపాయల వరకు 90 శాతం సబ్సిడీ ప్రత్యేకంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం పొందేందుకు గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయ పరిమితి లక్షా 50 వేల రూపాయల లోపు, పట్టణ ప్రాంతాలలో రెండు లక్షల రూపాయల లోపు ఉండాలని, తెల్ల రేషన్ కార్డులో దరఖాస్తుదారుని పేరు లేని పక్షంలో మాత్రమే ఆదాయ సర్టిఫికెట్ సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.వ్యవసాయేతర పథకాలకు అభ్యర్థుల వయస్సు 21 నుంచి 55 మధ్యలో ఉండాలని, వ్యవసాయ అనుబంధ రంగాల యూనిట్ల ఏర్పాటుదారులకు 60 సంవత్సరాల వరకు సడలింపు ఇవ్వడం జరిగిందని తెలిపారు. 5 సంవత్సరాలకు కుటుంబం నుంచి ఒకరికి మాత్రమే ఉపాధి పథకం మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా ఆదాయ ధృవీకరణపత్రం, కుల ధృవీకరణ, రవాణా రంగ పథకాలకు శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ పథకాలకు పట్టాదారు పాస్ పుస్తకం, దివ్యాంగులు సదరం సర్టిఫికేట్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, దుర్బల సమూహ ధ్రువీకరణ మండల శాఖ కమిటీ ద్వారా జారీ చేసిన పత్రంతో పాటు ఆన్ లైన్ పోర్టల్ లో దరఖాస్తు



చేయాలని అన్నారు.లబ్ధిదారులను ఎంపిక చేసిన తర్వాత వారికి మంజూరు పత్రాలు జారీ చేయడంతో పాటు యూనిట్ గ్రౌండింగ్, వ్యాపార నిర్వహణలో పాటించాల్సిన సూత్రాలపై శిక్షణ కూడా అందిస్తామని, ఆసక్తిగల యువకులు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఛలో సెంట్రల్ యూనివర్సిటీ పిలుపు విఛ్చిన్న.

**-ముందస్తు అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం...**

**- సెంట్రల్ యూనివర్సిటీ భూములు యూనివర్సిటీకే దక్కాలి...**

**- ఈ భూమాఫీ వెనకాల ఎవరున్నారో ప్రభుత్వం ప్రకటన చేయాలి...**

**- ప్రభుత్వమే దౌర్జన్యం చేస్తే ఎలా...**

**- ఏకపక్షంగా భూమి స్వాధీనం మంచిది కాదు...**

**- సిపిఎం నేత కే రాజయ్య...**

అక్షర విజేత పటాన్చెరువు

ఈరోజు అమీన్పూర్ పోలీసులు చలో సెంట్రల్ యూనివర్సిటీ పిలుపును విచ్చినం చేయడం కోసం ముందస్తుగా సిపిఎం నాయకులను అరెస్టు చేయడం జరిగినది. ఈ అరెస్టులను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే రాజయ్య మాట్లాడుతూ ప్రభుత్వ నిర్బంధ కాండను అందరూ ఖండించాలని ఆయన కోరారు, ప్రభుత్వము ఏకపక్షంగా, దౌర్జన్యంగా భూములను స్వాధీనం చేసుకోవడన్నీ తీవ్రంగా ఖండించారు, ఇదేం వైఖరి అని ఆయన సూటిగా ప్రశ్నించారు, ఆ భూమి ప్రభుత్వానికి ఎలా చెందిందని, ఏం ఆధారాలు ఉన్నాయని ఆయన ప్రశ్నించారు, నిజంగానే ప్రభుత్వ భూమి అయితే అన్ని ఆధారాలు చూపించిన తర్వాత అందరిని కన్వీస్ చేసిన తర్వాత పొజిషన్లో పోవాలి, అంతే కానీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ కు తెలవకుండా




యూనివర్సిటీ విద్యార్థులు తెలవకుండా భూములు ఎలా స్వాధీనం చేసుకుంటారని ఆయన అన్నారు. ఈ దౌర్జన్యం ఎక్కువ రోజులు చెల్లదని ఆయన అన్నారు, దౌర్జన్యంతో బలవంతంగా, పోలీసులు నిర్బంధంతో ఏ పని చేసినా ఫలితం దక్కదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వీటికి వెంటనే స్వస్తి పలికాలని ఆయన డిమాండ్ చేశారు, ఈ భూములను ఆక్రమించుకోవడానికి ఈ మాఫీయ వెనకాల ఎవరు ఉన్నారో ప్రభుత్వం ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు, చిన్న సాకు చూపి మా భూముల అనడం సరికాదని ఆయన అన్నారు, రాస్ట్రా వ్యాప్తంగా అరెస్టు చేయడం తీవ్రంగా ఖండించారు, సంగారెడ్డి జిల్లాలో కూడా విస్తృతంగా అరెస్టులు చేశారని ఆయన తెలిపారు, భూములు సెంట్రల్ యూనివర్సిటీ దక్కాలని ఆయన డిమాండ్ చేశారు, సెంట్రల్ యూనివర్సిటీ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంతే మరింతగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. విద్యాసంస్థలకు ఇచ్చిన భూములను రాబోయే కాలంలో ఇంకా విద్యారంగానికి ఉపయోగించాలి తప్ప, వ్యాపారం కోసమో, వ్యక్తుల కోసం కాదని ఆయన అన్నారు. అరెస్టు చేసిన వారిలో సిపిఎం జిల్లా నేత కే రాజయ్య మరియు పటాన్చెరు ఏరియా సిపిఎం నాయకులు జార్జి, నరసింహారెడ్డి తదితరులు ఉన్నారని ఆయన తెలిపారు.

# పేదలకు సన్న బియ్యం . ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**-రాష్టంలో ప్రజా పంపిణీ వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పు తెలంగాణ రాష్ట్ర దళిత నాయకుడు గంజికుంట్ల గోపీనాద్**

అక్షర విజేత ఖమ్మ

జిల్లాలో ఈరోజు పండుగ వాతావరణం సంతరించుకుంది ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదలకు సన్న బియ్యం పథకం ఈరోజు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర దళిత నాయకుడు గంజికుంట్ల గోపీనాథ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటను నిలబెట్టుకునికుంది.

పేదలకు రేషన్ కార్డులపై దొడ్డు బియ్యం బదులు సన్న బియ్యం ఇస్తామని అన్ని ప్రధాన పార్టీలు ఎన్నో ఏళ్లుగా చెబుతున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో ఇది కూడా ఒకటి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత ఖరీఫ్ సీజన్లో రైతుల నుండి క్వింటాకు రూ.500 బోనస్ ఇచ్చి 24 లక్షల టన్నుల సన్న వడ్లను కొనుగోలు చేసింది. వాటిని మిల్లింగ్ చేయించి, వచ్చిన బియ్యాన్ని పంపిణీ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం మాటిచ్చి ఇచ్చిన ప్రకారం మాట నిలబెట్టుకుని ఆయన అన్నారు.పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం ద్వారా ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం అదనంగా రూ.2,800 కోట్ల భారం పడనుంది. పేదల ఆకలి తీర్చడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి దొడ్డు బియ్యం పంపిణీకి ప్రతి సంవత్సరం రూ.10,665 కోట్లు ఖర్చు చేస్తున్నాయి. అంటే ఒక కిలో బియ్యంపై రూ.40 వరకు ఖర్చు చేస్తున్నారు. ఈ బియ్యాన్ని కొందరు మాత్రమే తింటున్నారు. మధ్యతరగతి ప్రజలు కిలో రూ.8-10కి బ్లాక్ మార్కెట్లో అమ్ముకుంటున్నారు. ఆ బియ్యాన్నే మళ్ళీ పాలిష్ చేసి హొటళ్లకు, టిఫిన్ సెంటర్లకు, దుకాణాలకు పంపుతున్నారు. కొందరు వ్యాపారులు గ్రామాల్లో బియ్యం సేకరించి ఇతర రాష్ట్రాలకు, దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. దీనివల్ల వేల కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారు కొందరు వ్యాపారులు గ్రామాల్లో బియ్యం సేకరించి ఇతర రాష్ట్రాలకు, దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. దీనివల్ల వేల కోట్ల రూపాయలు దళారులు, అక్రమార్కుల జేబుల్లోకి వెళ్తున్నాయి. ఇకపై ఈ అక్రమాలకు అడ్డుకట్ట పడింది అనటంలో ఎటువంటి అతిశయోక్తి లేదు.ప్రస్తుతం ఒక పేద కుటుంబంలో నలుగురు ఉంటే ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున నెలకు 24 కిలోల దొడ్డు బియ్యం వస్తుంది. దానిని కిలో రూ.10 చొప్పున అమ్మేసి, రూ.50 పెట్టి 25 కిలోల సన్న బియ్యం కొంటున్నారు. అమ్మిన బియ్యానికి రూ.240 వస్తే, కొన్న బియ్యానికి రూ.1,250 ఖర్చు చేయాల్సి



వస్తోంది. అంటే ఆ కుటుంబం నెలకు రూ.1010, సంవత్సరానికి రూ.12,120 చొప్పున అదనంగా ఖర్చు చేయాల్సి వస్తోంది. ఒక్కొక్క వ్యక్తిపై సంవత్సరానికి రూ.2,880 భారం పడుతోంది. రాష్ట్రంలోని రేషన్ లబ్ధిదారుల్లో దాదాపు 80 శాతం మంది దొడ్డు బియ్యాన్ని అమ్మి సన్న బియ్యం కొంటున్నారని అధికారులు అంచనా వేస్తున్నారు. దీనికోసం వాళ్ళు ఇతర అవసరాలను, ఇంటి ఖర్చులను తగ్గించుకుంటున్నారు. ఇకపై ఆ సమస్య ఉండదు. ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం వల్ల పేదలకు డబ్బు ఆదా అవుతుంది ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుంది.

# పేదోడికి ఇచ్చింది కాంగ్రెస్సే పేడోడికి చేసేదీ కాంగ్రెస్సే ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి





**అక్షర విజేత... నారాయణపేట/ మక్తల్**

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ లో భాగంగా నేడు మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ కార్ర్యమాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసి వియవంతంగా ప్రారంభించిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా వాకిటి శ్రీహరి బి ఆర్ కె ఫౌండర్ బాలకృష్ణ రెడ్డి

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రం ఇప్పటి వరకు పెడోడికి ఏమైనా చేశాయి అంటే అది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు, అందులో భాగంగా గతంలో రోటీ కపడా ,మఖాన్, గరిభీ హటావో, ఇందిరమ్మ ఇళ్లు లాంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేయడం జరిగిందన్నారు. అలాగే పంగ రోజుల్లో మాత్రం సన్న బియ్యం తినే పేదోడు ఇకమీదట ప్రతి రోజు సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో ఎంతో ఖర్చుతో కూడుకున్న, సన్న బియ్యం పంపిణీ కార్ర్యమాన్ని అమలు చేసిన తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గార్లకు మక్తల్ నియోజకవర్గ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు, అధికారులు,రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి పేదవాడికి కాంగ్రెస్ పార్టీ అండ





**- డిసిసి ఓబీసీ చైర్మన్ శెట్టి రామచంద్రరావు**

**అక్షర విజేత హుజూర్ నగర్ :**

సన్నబియ్యం పంపిణీ ప్రారంభించిన డిసిసి ఓబీసీ సూర్యాపేట జిల్లా చైర్మన్ శెట్టి రామచంద్ర రావు.మేళ్లచెరువు మండలం రేవూరు గ్రామంలో కొమ్ము యల్లమ్మ రేషన్ దుకాణం నందు సన్నబియ్యం పంపిణీ శెట్టి రామచంద్రరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం ఉగాది రోజున సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో లాంచనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టారు అని ,ఆహార భద్రత కార్డులు కలిగిన పేదలకు రేషన్ కార్డులపై దొడ్డు బియ్యం స్థానంలో సన్నబియ్యం ఇస్తామని రాష్ట్రంలో ప్రధాన పార్టీలన్నీ ఏళ్ల తరబడి చెబుతు వచ్చాయి కానీ కాంగ్రెస్ పార్టీ తోనే ఈ పథకం సాధ్యమైనది అని అన్నారు. గడచిన అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలోను కీలక హామీగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించి మాట నిలబెట్టుకుంది అని అన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో 80% శాతం పేదలకు లబ్ధి చేకూరుతుందని,ఇది చాలా సంతోషకరమైన విషయం అని ప్రతి పేదవాడికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విప్పకుంట్ల సుధాకర్ రెడ్డి,సాదం సత్యనారాయణ,అరమాసు శ్రీనివాసరావు,పసుపులేటి హనుమంతరావు,భూతం సత్యనారాయణ,రంగా లక్ష్మీనారాయణ,ముత్తినేని రమేష్,సీతారామయ్య, కృష్ణ, సతీష్,వెంకటేశ్వర్లు, నార్ల ఆదినారాయణ, గోవిందరాజు,లక్ష్మణరావు గ్రామపెద్దలు,కాంగ్రెస్ నాయకులు, మహిళలు,రేషన్ కార్డుదారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్బంధాన్ని ఖండిస్తూ అక్రమ అరెస్టులను వ్యతిరేకించండి

**- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గన్నేరం నర్సయ్య పిలుపు**

**-హెచ్ సి యు భూములు అమ్మకం నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్**

**-ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్**





**అక్షర విజేత ఇల్లంతకుంట:**

హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల మీద, యూనియన్ నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని సిపిఎం, ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని, హెచ్.సీ. యు భూముల రక్షణ కోసం సీపీఎం, ఏఐఎస్ఎఫ్ పోరాటాలు నిర్మిస్తుందని కానీ రాష్ట్ర కమిటీలు ఎలాంటి పిలుపుఇవ్వకుండా పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం అందులో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. మంగళవారం జిల్లా వ్యాప్తంగా ఎక్కడికక్కడ సిపిఎం, ఏఐఎస్ఎఫ్ నాయకత్వాన్ని అక్రమంగా అరెస్టు చేయడాన్ని అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు వ్యతిరేకించాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా గన్నెరం నర్సయ్య, మంద అనిల్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పోరాటాల మీద, నాయకుల మీద నిర్బంధం పెరిగిందని వారు విమర్శించారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ వారు అనేక మాయ మాటలు చెప్పారని ఇప్పుడు అధికారం చేపట్టాక గత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఈ ప్రభుత్వం అనుసరిస్తుందని విమర్శించారు. తమ ప్రభుత్వ మనుగడ కోసం ప్రభుత్వ భూములను అమ్ముకోవడ%శీ% అన్యాయం అన్నారు. 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను ప్రభుత్వము ఇప్పటికైనా విరమించుకోవాలని డిమాండ్ చేశారు.విశ్వవిద్యాలయాలను, విద్యా వ్యవస్థను బలోపేతం చేయవలసిన దశలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కు తీసుకొని అమ్మకానికి పెట్టిందని ఇప్పటికైనా విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూమిని అమ్మకానికి పెట్టవద్దని, యూనివర్సిటీ అభివృద్ధికే వినియోగించాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ నాయకత్వంలో గత కొద్ది రోజులుగా విద్యార్థులు పోరాడుతున్నారని అన్నారు. ఉన్నట్టుండి నిన్న పెద్ద ఎత్తున పోలీసులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తూర్పు క్యాంపస్‌లోకి బుల్డోజర్లతో ప్రవేశించడాన్ని , ప్రభుత్వం ఎంపిక చేసిన 400 ఎకరాల స్థలం దాటి తూర్పు క్యాంపస్ స్థలంలో కూడా చదును చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. అమ్మొద్దని ప్రశ్నిస్తున్నా విద్యార్థులను అరెస్టు చేయడం, పోలీస్ స్టేషన్లల్లో నిర్బంధించారని పైగా మరోసారి ఆందోళన చేయబోమని అంగీకరిస్తూ వీడియో చేస్తేనే విడుదల చేస్తామని ఒత్తిడి చేయడం ఇది అభ్యంతరకరం, అప్రజాస్వామికమని దీనిని అందరూ ఖండించాలని అన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నామని, 400 ఎకరాల భూమి అమ్మకం ప్రయత్నాలను విరమించాలని, విద్యార్థుల మీద కేసులు ఉపసంహరించకోవాలని, తక్షణం అరెస్టు చేసిన విద్యార్థులను, రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం, ఏఐఎస్ఎఫ్ నాయకత్వాన్ని వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.అలానే వెంటనే విద్యాశాఖ మంత్రిని కేటాయించాలి. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని అన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం మాదిరిగా ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం యువత పై దృష్టి పెట్టి డ్రాక్స్, గంజాయి నిర్మించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. గత ప్రభుత్వంలో విద్యార్థులకు ఎలా అన్యాయం జరిగిందో ఈ ప్రభుత్వం అధికారంలో వచ్చిన నుండి విద్యార్థులకు అన్యాయం జరుగుతున్న పరిస్థితి ఉందన్నారు. ప్రజా పరిపాలనలో భాగంగా విద్యార్థులకు న్యాయం చేయాలని హెచ్చరించారు.

## కొత్త రేషన్ కార్డులపై ప్రధాని ఫోటోను ముద్రించాలి

**అక్షర విజేత మల్యాల కొండగట్టు**



తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే కొత్త రేషన్ కార్డులపై ముఖ్యమంత్రి ఫోటో సంభంధిత శాఖ మంత్రి ఫోటోతో పాటు ప్రోటోకాల్ ప్రకారం ప్రధానమంత్రి ఫోటో కూడా ముద్రించాలని బిజెపి మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు.

భారత ఆహార భద్రత చట్టం ప్రకారం నిరుపేదలకు 10 వేల కోట్లు సబ్సిడీ ఇచ్చి ఉచితంగా కేంద్రం బియ్యం పంపిణి చేస్తే అది రాష్ట్ర ప్రభుత్వం యొక్క గొప్ప అని చెప్పుకోవడం సిగ్గుచేటని సొమ్ము ఒకరిది సోకు ఇంకొకరిది అన్నట్లుగా ఉందని,5 సంవత్సరాలనుండి ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కార్యక్రమం కింద తెలంగాణాలోని 3 కోట్ల యాభై లక్షల మందికి ప్రతి నెల 6 కిలోల బియ్యాన్ని ఉచితంగా ఇస్తున్నారని అన్నారు.కేంద్ర ప్రభుత్వం తెలంగాణను చిన్న చూపు చూస్తుందని అభివృద్ధికి నిధులు ఇవ్వడం లేదని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధిలో 90 శాతం నిధులు కేంద్రానివేనని అభివృద్ధి పనులు జరిగిన చోట కేంద్ర ప్రభుత్వం వాటాను రాష్ట్ర ప్రభుత్వం వాటాను సూచించే బోర్డులను ఏర్పాటు చేసి పారదర్శకమైన పాలనను అందించాలని సూచించారు.గ్రామాల్లో సీసీ రోడ్డు నిర్మాణం జరిగిన ప్రతి చోట ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా సమీక్ష సమావేశం

**-జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొండమీది నరసింహారావు నియామకం**

**అక్షర విజేత హుజూర్ నగర్ :**



సూర్యాపేట జిల్లాలో కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా సమీక్ష సమావేశంలో భాగంగా జోనల్ కో ఆర్డినేటర్ దయాకరన్ మౌర్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు జిల్లాలోని నాయకులకు బహుజన మహనీయులు మన బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం వారు చేసిన పోరాటాన్ని కొనసాగించాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని గుర్తు చేశారు.అలాగే భారత దేశ ప్రజలందరికీ ప్రాణవాయువు లాంటి భారత రాజ్యాంగం ప్రమాదంలో ఉంది కాబట్టి దాన్ని కాపాడాల్సిన బాధ్యత బహుజన ఉద్యమ నాయకుల మీద ఉందని అన్నారు.బీసీ ఎస్సీ ఎస్టీ మత మైనారిటీ ప్రజలందరినీ నిరంతరం జాగృతం చేస్తూ రేపటి స్థానిక ఎన్నికలలో పోటీలో నిలబడాలని సూచించారు.అలాగే సూర్యాపేట జిల్లాకు నూతన జిల్లా కమిటీ నియామకంలో భాగంగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొండమీది నరసింహారావు ని నియమించడం జరిగింది.

## ఇచ్చిన హామీలను నెరవేర్చిన సీఎం రేవంత్ రెడ్డి

**- కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కూన చిన్నారావు కొవ్వాసి దుర్గారావు**

**-రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు**



**అక్షర విజేత అశ్వారావుపేట**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండలం. సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని రేషన్, దుకాణాల్లో నేటి నుంచి నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు లబ్ధి.ఎన్నికల హామీలో భాగంగా సన్న బియ్యం పంపిణీని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రభుత్వం.రాష్ట్రంలో పేదల భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేసినది సన్న బియ్యం పంపిణీలో భాగంగా అశ్వారావుపేట నియోజకవర్గంలోని ఊట్లపల్లి గ్రామంలో ప్రభుత్వ చౌక దుకాణంలో సన్న బియ్యం కాంగ్రెస్ నాయకులు సత్యం రామకృష్ణ. కాంగ్రెస్ పార్టీగ్రామ కమిటీ అధ్యక్షులు కొవ్వాసి దుర్గారావు. వేదాంతపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కూనచిన్నారావు. కలిసి పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రంలో 85% ప్రజలు.ఈ పథకాన్ని పొందుతున్నందుకు ప్రభుత్వానికి ముఖ్యమంత్రి.రేవంత్ రెడ్డికి.కృతజ్ఞతలు తెలియజేశారు, రాజీవ్ యువ వికాసం పథకాన్ని పొందుటకు ఈనెల 14 వరకు గడువు ఉందిఅని. యువత వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఊట్లపల్లి సేల్స్ మెన్ సున్నం తిరుపతిరావు. పెనుమత్స రాంబాబు. సాదు జోషి. బేతి అంజిబాబు. రెడ్డి. ఊరుకొండ వెంకటేశ్వరరావు. తదితరులు పాల్గొన్నారు,

## ఆదిత్య పరా శ్రీ స్వామికి భద్రత కల్పించండి

**-నకిలీ ఐడీలతో అకౌంట్లు సృష్టించి డాక్టర్ ఆదిత్య పరా స్వామికి బెదిరింపులు**

**అక్షర విజేత...**

**నారాయణపేట/ మక్తల్**



నారాయణ పేట జిల్లా బిజ్వార్ గ్రామం అంబాత్రయ క్షేత్రం పీఠాధిపతి ఆదిత్య పరా స్వామికి కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు భద్రత కల్పించాలని ఓబీసీ మోర్చ నారాయణ పేట జిల్లా నాయకులు కొండ సత్య యాదవ్ సైన్యం నారాయణ పేట జిల్లా నాయకులు

బాల్ రాజ్ యాదవ్ డిమాండ్ చేశారు. ఆదిత్య పరా స్వామి వారు ఇటీవల కాలంలో కాలంలో ఆయా కార్యక్రమాల్లో పాల్గొంటు హిందువులను చైతన్యం చేస్తూ ప్రసంగిస్తుండటంతో కొంత మంది నకిలీ ఐడీలతో అకౌంట్లు సృష్టించి బెదిరింపులకు పాల్పడుతున్నట్లు ప్రభుత్వాల దృష్టికి తీసుకువస్తున్నాను. ఏప్రిల్ 4వ తేదిన అంబాత్రాయ క్షేత్రం లో నిర్వహించే 5వ గోమాత కల్యాణాం ఉంటుంది కనుక ఈ నెల 4వ తేది వరకు ప్రభుత్వం భద్రత కల్పించాలని ఓబీసీ మోర్చ నారాయణ పేట జిల్లా నాయకులు కొండ సత్య యాదవ్ సైన్యం నారాయణ పేట జిల్లా నాయకులు బాల్ రాజ్ యాదవ్ డిమాండ్ చేశారు

# నిరుపేదలకు వరం సన్నబియ్యం పథకం.





**-కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి.**

**-ఆరుట్లలో ఘనంగా సంబరాలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.**

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పథకం నిరుపేదలకు వరం లాంటిదని పేదలందరు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం ఆరుట్ల గ్రామంలోని 3 రేషన్ షాపుల వద్ద లబ్దిదారులకు స్వీట్లు పంచుతూ ఘనంగా సంబరాలు చేసుకుంటూ సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ ప్రజల హృదయాల్లో నిలిచిపోతుందని పేద ప్రజల పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకుంటున్న పథకాల వల్ల ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, మాజీ ఎంపిటీసీలు కావలి శ్రీనివాస్, లాలగారి శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షకార్యదర్శులు రావుల భాషయ్య, దాసరమోని రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెరుకు నర్సింహా, బుట్టి కృష్ణ, మార లక్ష్మణ్, కంబాలపల్లి బుగ్గరాములు, కోరే బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడ్డిమల్ల చంద్రయ్య, మార సురేష్, అంతటి రాజు గౌడ్, ఎన్నిదుల సురేష్, వస్పరి కుమార్, సుంకరి ప్రవీణ్, మద్దెల గోపాల్, దాసరమోని అశోక్, భాస్కర్, రైనా, ఎండి.అశ్రఫ్, కావలి దర్శన్, ఇంద్రోజు సుకేశ్వర్, గడ్డం సత్తయ్య, గడ్డం మల్లేష్, మారగోని శివ, ఎన్నిదుల మహేష్, డాక్టర్ దశరథ, ఎండి.జాఫర్, ఎండి.అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# వెన్న నిఖిల్ రెడ్డి విగ్రహం ఆవిష్కరణ..







**-ఆవిష్కరించిన మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి**

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

సూర్యాపేట బిఆర్ ఎస్ పార్టీ నాయకులు వెన్న రవితేజ రెడ్డి తమ్ముడు వెన్న నిఖిల్ రెడ్డి చిన్న వయసులోనే రోడ్డు ప్రమాదంలో మరణించడం అత్యంత భాధాకరమని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు కాసరబాద్ సమీపంలోని వారి వ్యవసాయ క్షేత్రం లో వెన్న నిఖిల్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని, స్మారక వనాన్ని జగదీష్ రెడ్డి ప్రారంభించారు. నిఖిల్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

వెన్న నిఖిల్ రెడ్డి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. భగవంతుడు ఆయన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులను చల్లగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నిఖిల్ రెడ్డి తల్లిదండ్రులు వెన్న సతీష్ రెడ్డి మాధవిలు, సోదరుడు రవితేజ రెడ్డి లు పాల్గొని నిఖిల్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు నిమ్మల శ్రీనివాస్ గౌడ్, గండూరి ప్రకాష్, ఆకుల లవకుశ, ఉప్పల ఆనంద్, మొరిశెట్టి శ్రీనివాస్, జీడి భిక్షం, నెమ్మది భిక్షం, సవరాల సత్యనారాయణ, తహెర్ పాషా, బూర బాలసైదులు, వల్దాసు జాని, బత్తుల జాని, గాలి సాయి కిరణ్, ఈదుల యాదగిరి, కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా కళాకారుడు డా. శ్యామల్ నాయక్ కు అరుదైన గౌరవ సన్మాన సత్కారం.

**-రంగస్థలం కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి.**

**-నాటక సమాజ సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు తడక మల్ల రామచంద్రరావు.**

అక్షర విజేత ములుగు ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ కేంద్రంగా 33 జిల్లాల రంగస్థల కళాకారుల సన్మాన కార్యక్రమంనకు రాష్ట్ర అధ్యక్షులు చిలపాక సదానందం అధ్యక్షతన ఘనంగా జరిగింది. కాగా ఇట్టి కార్యక్రమానికి రాష్ట్ర నాటక సమాజాల సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు తడకమల్ల రామచంద్రరావు, ఆకుల సదానందం, ప్రధాన కార్యదర్శి సాదు శ్యాంప్రసాద్ కార్యక్రమానికి హాజరై రాష్ట్రంలోని అన్ని జిల్లాల రంగస్థల, నాటక కళాకారులను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఆకుల సదానందం మాట్లాడుతూ, తెలుగు రాష్ట్రాలలో కలలను అభివృద్ధి పరచాలని, ప్రతి జిల్లా నుండి కార్యక్రమాలు జరపాలని, ఇట్టి కార్యక్రమాలకు జరిపే కళాకారులకు ప్రభుత్వం పెన్షన్స్ ఇవ్వాలని,సారధి కళాకారులలో రంగస్థలం కళాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అంతేకాకుండా ఇందిరమ్మ గృహ నిర్మాణాలు చేపట్టి కళాకారులకు అందజే యాలని, దీనితోపాటు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలన సంక్షేమ కార్యక్రమాల లో రంగస్థల కళాకారులకు ప్రదర్శనలు చేసే అవకాశం కల్పించాలని ఇట్టి విషయాల ను లేక



ద్వారా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు అందించడం జరిగిందని దీనితో ఆయన రంగస్థలం కళాకారులకు తగు సముచిత న్యాయం చేస్తానని తెలిపారని కళాకారుల రాష్ట్ర అధ్యక్షులు సదానందం తెలిపారు. అనంతరం ములుగు జిల్లా రంగస్థల కళాకారుడు( ఘంటసాల పాటల ) ఆలాపకుడు డా.పోరిక శ్యామల్ నాయక్, బూసి కొండ రవీందర్, కళారంగ వ్యవస్థాపకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గూడూరు బాలాజీ, వరంగల్ సదానంద చారి, శర్మ తోపాటు తదితర కళాకారులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సన్న బియ్య పథకాన్ని ప్రారంభించిన అఖిలపక్ష నాయకులు

అక్షర విజేత ముదిగొండ :

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ సన్నబియ్యాన్ని పథకాన్ని పేదలకు అందించి నిరుపేదల ఆకలి తీరుస్తున్నది. ప్రజా ప్రభుత్వం ప్రారంభించిన సన్న బియ్యం పథకం ఈరోజు మండల కేంద్రం ముదిగొండ గ్రామంలో అఖిలపక్ష నాయకులు, ఈ సన్నబియ్యాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అఖిలపక్ష నాయకులు, మందరపు నాగేశ్వరరావు, (బుల్లెట్టు బాబు), మందరపు ఉపేంద్రరావు, మందరపు శ్రీనివాసరావు,(చిన్న బాబు), మందరపు ఎర్ర వెంకన్న, బట్టు పురుషోత్తం,మంకెన దామోదర్, తాళ్ల శ్రీను. తదితర గ్రామ నాయకులు. కాంగ్రెస్ అధికార పార్టీ నాయకులు.బిఆర్ఎస్ పార్టీ నాయకులు, సిపిఎం పార్టీ నాయకులు, ప్రజా సంఘాలు, గ్రామ పెద్దలు, ప్రజలు, పాల్గొన్నారు.



## రేపు దొడ్డి కొమరయ్య విగ్రహావిష్కరణ



అక్షర విజేత తిరుమలాయపాలెం

తిరుమలయపాలెం మండలం కాకరవాయి గ్రామపంచాయతీలో ఏప్రిల్ మూడవ తారీఖున దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా కాకరవాయి గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నాటి నిజాం ప్రభుత్వాన్ని నిజాం ప్రభుత్వం యొక్క అరాచకాన్ని రజాకారుల దురాగతాలను నిరసిస్తూ ఆనాటి దొర విసునూరు దేశముఖ ఆగడాలను అంచి వేయడానికి కడివెండి గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న క్రమంలో ముందు వరుసలో నిలిచాడు మన దొడ్డి కొమరయ్య దొరపెత్తందార వ్యవస్థపై దొర దొర ఆగడాలను వారిని విచ్ఛిన్నం చేయడం కోసం కాల్పులు జరపగా తూటాలకు బలిఐ నేలకొరిగాడు మన దొడ్డి కొమరయ్య అలాంటి మన దొడ్డి కొమరయ్య స్ఫూర్తి చిహ్నంగా కాకరవాయి గ్రామంలో విగ్రహావిష్కరణకు ప్రతి ఒక్కరు చైతన్ ఇవ్వాలని తన మరణంతో తెలంగాణ రైతాంగ సాహిత పోరాటం మొదలై తన మరణంతో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం మొదలై దొరల గడియలను కూల్చివేసింది భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడుగా చర్చ పుటల్లో నిలిచిన దొడ్డి కొమరయ్య ని స్మరించుకుంటూ మన కాకరవాయి గ్రామంలో దొడ్డి కొమరయ్య ప్రతిష్టింపజేసి వారి ఆశయాలను కొనసాగించాలని తెలియజేస్తున్నాను. కావున ఇదే పిలుపుగా భావించి మండలంలోని ప్రతి ఒక్కరూ యాదవ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కాకరవాయి యాదవ సంఘం గ్రామ కమిటీ కోరుతున్నాయి ఇట్టి దొడ్డి కొమరయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ సంగం రెడ్డి పృధ్విరాజ్ యాదవ్ ( తెలంగాణ కాంతి దల్ వ్యవస్థాపక అధ్యక్షులు) విచ్చేయుచున్నారు కూరాకుల నాగభూషణం యాదవ్ ,పగడాల నాగరాజు యాదవ్, మేకల మల్లి బాబు యాదవ్, దుబ్బాకుల శ్రీను, యాదవ్, ఎన్నబోయిన ,రమేష్ యాదవ్ ,చిట్యాల శ్వేత ఐలమ్మ (చాకలి ఐలమ్మ మనవరాలు )ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించువారు కాకరవాయి యాదవ సంఘం సభ్యులు యాదవ సంఘం అధ్యక్షులు బోరా లింగయ్య యాదవ్ తెలిపినారు

## బాబు జగ్జీవన్ రావు నూతన కమిటీ ఎన్నిక



అక్షర విజేత... నారాయణపేట/ మక్తల్

మక్తల్ పట్టణ కేంద్రంలో మంగళవారం బాబు జగ్జీవన్ రావ్ కాలనీలో నూతన కమిటీని పెద్దలు గౌరవ అధ్యక్షులు కోరిమారెప్ప,నారాయణ, లింగప్ప,కనకప్ప,బస్వరాజ్,యం.ఆర్ అనిల్, వెంకటప్ప, పోస్ట్ జుట్ల రాములు, జుట్ల శంకర్, అశోక్ కుమార్, మోహన్,గట్టు కురుమయ్య, విష్ణువర్ధన్, డేవిడ్ మహారాజ్, యం.ఆర్ వెంకటప్ప ల ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నుకోబడిన నూతన కమిటీ సభ్యులు అధ్యక్షుడుగా జుట్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా నరేందర్,ప్రధాన కార్యదర్శిగా అజయ్ రాజ్, సహాయ కార్యదర్శులు శ్యాంసుందర్, శ్రీనివాస్, శాంతప్ప, కోశాధికారిగా మారుతి, సహాయ కోశాధికారిగా వెంకట్ నారాయణ, మీడియా కన్వీనర్ గా ఆంజనేయులు, అజయ్, జగదీష్, కార్యవర్గ సభ్యులుగా, బాలరాజ్ వెంకటేష్, పోతుల భీమన్న, కె.అశోక్, ఏం ఆర్ రాఘవేంద్ర, ప్రశాంత్,సర్వజ్ఞ,దత్తురాం, ప్రవీణ్, సమీర్, రామకృష్ణ, శ్రీనివాస్, జ్ఞాన ప్రకాష్, సాయికుమార్, అమలి శ్రీనివాస్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీని ఉద్దేశించి పెద్దలు కోరి మారెప్ప, నారాయణ,మాట్లాడుతూ... ఈ కమిటీని ఎన్నుకోవడం చాలా ఆనందకరమైన విషయంగా భావిస్తున్నాను. ఒక కమిటీ ఉండడం వలన చాలా ప్రయోజనాలు ఉన్నాయి.అని కాలనీ సమస్యల కొరకై అందరూ కలిసి ఏకమై కమిటీని ముందుకు నడుచుకోవాలి. నూతన కమిటీ సభ్యులందరూ ముందస్తు జరగబోయే బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలను నూతన కమిటీ ఆధ్వర్యంలో అందరూ కలిసికట్టుగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నుకోబడిన నూతన కమిటీ సభ్యులు పెద్దలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా ఉత్తమ్, పద్మావతి రెడ్డి గార్ల, వివాహాది దినోత్సవ వేడుకలు.



అక్షర విజేత మునగాల

మునగాల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, వద్ద మంత్రి ఉత్తమ్, కోదాడ శాసనసభ్యురాలు పద్మావతి రెడ్డి గార్ల, వివాహాది దినోత్సవ వేడుకలను, మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి గారు పాల్గొన్నారు... ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొట్టయ్య, %అత్‌బఎ% జిల్లా అధ్యక్షులు కాసర్ల శ్రీను, వర్కింగ్ ప్రెసిడెంట్ దేవినేని రవి, గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ము ఈదా రావు, మండల యూత్ అధ్యక్షులు సాయి ,మండల కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీనివాస్ గౌడ్, కీత రమేష్, సంజీవ రావు, శర్మ, చింతకయల నాగరాజు, పనస విజయ్, సంగిశెట్టి ఆంజనేయులు, వీరభద్రం, గుండు నాగేశ్వరరావు, మండవ శ్రీను, కాసర్ల వెంకట్ శ్రీను, గోపి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రేషన్ బియ్యం మాఫియా బంద్..







**-రేషన్ డీలర్ల ముందు మహిళల సందడి..**

**-సన్న బియ్యం పంపిణీతో ప్రజలకు మేలు..**

**-ఒక్కొక్కరికి 6 కిలోలు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..**

**-దామోదర్ రెడ్డి ప్రజలకు ఎలాగా అందుబాటులో ఉన్నారో మేము కూడా అలాగే ఉంటాం..**

**-ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి..**

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రేషన్ బియ్యం మాఫియా బంద్ అయిపోయిందని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి కొప్పుల వేణారెడ్డి లు అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రం పెన్ పహాడ్ మండలం అనాజిపురం గ్రామం,7వ వార్డు, 25వ వార్డు, 4వ వార్డులలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు ప్రజలు సన్న బియ్యం దొడ్డు బియ్యానికి మధ్య వ్యత్యాసాన్ని గమనించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల ప్రభుత్వం అని అన్నారు. రెండు కోట్ల 81 లక్షల మంది లబ్ధిదారులు రేషన్ కార్డు ద్వారా ఈరోజు సన్నబియ్యం అందుకుంటున్నారని అన్నారు. గత పది సంవత్సరాల కాలంలో రేషన్ కార్డు లేదని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి ఒక్క పేదవారికి సన్న బియ్యం తినే అవకాశం వచ్చిందని అన్నారు. గతంలో పదివేల 640 కోట్ల రూపాయలు వెచ్చించి దొడ్డు బియ్యానికి ఖర్చు చేసేవారని తెలిపారు. దీని ద్వారా దళారుల వ్యవస్థ అంతమైపోతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు రైతు భరోసా,రైతు బీమా, రైతు బంధు లాంటి ఎన్నో కార్యక్రమాలను చేసిందని దానికంటే ఈ సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రజలకు ఆనందాన్నిచ్చిందన్నారు. గత పది సంవత్సరాల కాలంలో పేదవాళ్లకు ఇండ్లు ఇవ్వలేదని మన కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇస్తామని తెలిపారు.రాంరెడ్డి దామోదర్ రెడ్డి సూర్యాపేట నియోజకవర్గంలో స్వల్ప మెజార్టీతో ఓడిపోయిన ప్రజల కోసమే పని చేస్తారని అన్నారు. మాజీ మంత్రి సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశానుసారం ఈరోజు మేము మీ ముందుకు వచ్చామని ప్రజలకు దామోదర్ రెడ్డి ఏ విధంగా అందుబాటులో ఉన్నారో ఇప్పుడు మేము కూడా మీకు అదే విధంగా అందుబాటులో ఉంటామని మీకు ఎటువంటి సమస్యలు వచ్చినా ప్రజా దర్బార్ లో చెప్పుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెన్ పహాడ్ మండలం ఎమ్మార్వో లాలు, మండల పార్టీ అధ్యక్షులు తూముల సురేష్, తూముల భుజంగరావు, కుంభం రాజేందర్ రేణుక, కోడి శివ యాదవ్, కోల నాగరాజు,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, సిరివెళ్ల శబరి, మకట్ లాలు, మధ్యబోయిన శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గ్రామ శాఖ అధ్యక్షులు మీదిమళపు దామోదర్ రెడ్డి, రేషన్ డీలర్ పర్వతపు రాంబ్రహ్మం, దైద రవి, సురేష్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం.



అక్షరవిజేత, దేవరకొండ ప్రతినిధి

దేవరకొండ కార్యవర్గం సమావేశం సహా అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం జరిగినది. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు దామోదర్ రెడ్డి, అంకం చంద్రమౌళి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 2023 నుండి నేటి వరకు 5 విడతల కరువు బత్యం డి ఎ 14.25 శాతం మంజూరు చేయకపోవడం విచారకరం అని అన్నారు. మరియు ఒక శాతం పెన్షన్ నుండి తీసుకొని కార్పొరేట్ వైద్యం అందిస్తామని చెప్పి ఇప్పటివరకు అమలు చేయకపోవడం విచారకరం అన్నారు. పెరిగిన ధరలకు వలన ఉద్యోగులు, పెన్షనర్స్ చాలా ఇబ్బంది పడుతున్నారు అన్నారు. ఈ బడ్జెట్లో కూడ ప్రకటించక పోవడం బాధకలిగిస్తుంది అన్నారు. అనంతరం సభ్యులు ఆనందం కృష్ణయ్య రిటైర్డ్ వార్డెన్ 67వ పుట్టినరోజు వేడుక సందర్భంగా వారిని శాలువ, కిరీటంతో సత్కరించి స్వీట్ తినిపించడం జరిగినది. తాను వారి శ్రీమతి సంతోషం వ్యక్తం చేస్తూ మా దేవరకొండ కార్యవర్గం చక్కటి కార్యక్రమముల ద్వారా మమ్మల్ని ఆనందపరుస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణ రెడ్డి, కోశాధికారి పంగనూరు లింగయ్య, ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఐజాక్,కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్,ఆడిటర్ కాశిమల్ల చెన్నయ్య, కార్యవర్గం సభ్యులు మోటమర్రి పురుషోత్తం, గుమ్మడివెల్లి కోటయ్య, జంపాల యాదగిరి, సభ్యులు పాలుగోన్నారు.

## ఆరోగ్య పోషకాహార దినోత్సవం అంగన్వాడి కేంద్రంలో ఘనంగా నిర్వహించారు



అక్షర విజేత వీపనగండ్ల:

వీపనగండ్ల మండల కేంద్రంలో అంగన్వాడి కేంద్రంలో ఆరోగ్య పోషకాహార దినోత్సవం మంగళవారం మహిళా గ్రామ సంఘం అధ్యక్షురాలు చిట్టెమ్మ,కార్యదర్శి ముంత అలివేల పసిపిల్లల ఎదుగుదల కోసం ప్రభుత్వం నుండి వచ్చినటువంటి గుడ్లు,బాలామృతం చిన్నారుల తల్లులకు పంపిణీ చేశారు. అదేవిధంగా ఏడు నెలల నుండి 3 సం"ల వరకు వయసు ఉన్న పిల్లలకు ప్రభుత్వ నుండి పౌష్టికాహారాలు అన్ని ఇస్తామని అన్నారు. పుట్టిన పిల్లలనుండి 5సం"ల వయసు ఉన్న పిల్లల ఎత్తు,బరువు పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు సుగుణ బాయ్, ఎల్లమ్మ,మహేశ్వరి, ఆయమ్మలు లచ్చమ్మ,నీరజ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు అమ్మడం ప్రజా పాలన..

**-సిపిఎం మండల ప్రధాన కార్యదర్శి డి బాల్ రెడ్డీ**



అక్షర విజేత వీపనగండ్ల:

కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ విశ్వవిద్యాలయంలో 400 ఎకరాలు భూమిని అమ్మడాని నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో కార్యకర్తలను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల ప్రధాన కార్యదర్శి డి బాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వమని చెప్పుకుంటూ విశ్వవిద్యాలయానికి సంబంధించిన భూములను అమ్మి ఆదాయాన్ని సమకూర్చుకోవడం ఆలోచన తప్పు అని అన్నారు. విద్యా రంగంలో పెరుగుతున్న పోటీ తత్వానికి అనుకూలంగా ఇంకా విద్యాసంస్థల నిర్మించాలి కానీ ప్రవేట్ వ్యక్తులకు విశ్వవిద్యాల భూములు అమ్మడం మంచిది కాదని అన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ భూములను ప్రైవేటు సంస్థలకు అమ్మినట్లుగా ఇప్పుడు అదే తప్పు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని ఎద్దేవ చేశారు. పట్టణాలలో నిరుపేద పేద మధ్యతరగతి ప్రజలకు నివాసం ఉండడానికి ఇల్లు కూడా లేదని అలాంటి అర్హులైన ప్రజలను గుర్తించి ప్రభుత్వ స్థలాలలో వారికి ప్రభుత్వమే ఇల్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచడానికి అనువైన వివిధ మార్గాలను చూడాలని హైదరాబాద్ విశ్వవిద్యాలయ భూముల అమ్మకాన్ని వెంటనే ఆపివేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం డిమాండ్ చేశారు.సిపిఎం మండల నాయకులు సిహెచ్ వెంకటయ్య, జక్కుల ఆశన్న,నక్క ఈశ్వర్,నవీన్ తదితర కార్యకర్తలను ముందస్తుగా అరెస్టు చేయడం జరిగింది. భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేసి ప్రభుత్వ భూములను కాపాడుకుంటామని అన్నారు.

## మహిళా శక్తి కార్యక్రమానికి విచ్చేస్తున్న మంత్రి సీతక్క పర్యటనను విజయవంతం చేయాలి.

**-గోవిందరావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ పిలుపు.**

అక్షర విజేత ములుగు ప్రతినిధి:



గోవిందరావుపేట మండల కేంద్రంలోని బ్రిడ్జి దగ్గర ఉన్న పి.ఎస్.ఆర్.గార్డెన్స్ నందు బుధవారం రోజున ఉదయం 11 గంటలకు, మహిళా శక్తి కార్యక్రమం నిర్వహించ బడును. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖా మాత్యులు దనసరి అనసూయ సీతక్క, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ గార్లు విచ్చేస్తున్నారు. కావున గోవిందరావుపేట మండల రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ పాల్గొని మహిళా శక్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## టీ.ఎస్.జె.యు జిల్లా జర్నలిస్ట్ నాయకులను ఘనంగా సన్మానించిన సేవాలాల్ సేన జిల్లా కమిటీ.

అక్షర విజేత ములుగు ప్రతినిధి:

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని కాకతీయ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ నూతన జిల్లా కమిటీ జిల్లా అధ్యక్షుడిగా ఎడ్ల సంతోష్, ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్ లు ఇటీవల ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా బంజారా సేవాలాల్ సేన జిల్లా కమిటీ నాయకులు కాకతీయ ప్రెస్ క్లబ్ లో టీ.ఎస్.జె.యు జిల్లా కమిటీ నాయకులను శాలువాతో ఘనంగా సన్మానించుకోవడం జరిగిందని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నూతన టీ.ఎస్.జె.యు జిల్లా కమిటీ ఎన్నిక కావడం వారిని ఘనంగా సన్మానం చేయడం జరిగింది మరెన్నో ఉన్నతమైన పదవులు చేపట్టాలని మేము మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నామని అన్నారు. బంజారా సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు భూక్య రాజు నాయక్, ముఖ్య రూప్ సింగ్ సేవాలాల్ సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రాజు నాయక్, సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షులు నగవత్ రాజేందర్ నాయక్, సేవాలాల్ సేన జిల్లా నాయకులు, ఈ కార్యక్రమంలో జర్నలిస్టు నాయకులు జిల్లా ఉపాధ్యక్షుడు బండారి రాజు,సంయుక్త కార్యదర్శి కాడపాక రవి,ఆర్గనైజ్ సెక్రెటరీ చంద్రమౌళి,జిల్లా నాయకులు బొల్లేపల్లి జగన్ తదితరులు పాల్గొన్నారు.



## పొట్టపెంజర రాజారావు చిత్ర పటానికి నివాళులు అర్పించిన రెవెన్యూ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి





**-రాజారావు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన లచ్చిరెడ్డి**

అక్షర విజేత ఖమ్మం :

విశ్రాంత ఆర్డిఓ పొట్టపెంజర రాజారావు మృతి రెవిన్యూ శాఖతోపాటు రెవెన్యూ ఉద్యోగులకు తీరని లోటు అని తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ రాష్ట్ర డిప్యూటీ కలెక్టర్ల సంఘం అధ్యక్షులు వి లచ్చిరెడ్డి అన్నారు మంగళవారం విశ్రాంత ఆర్డిఓ రాజారావు కుటుంబ సభ్యులను కలిసి వారిని ఓదార్చారు ఈ సందర్భంగా రాజారావు చిత్రపటానికి లచ్చిరెడ్డి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజారావు ప్రభుత్వ ఉద్యోగిగా నిబద్ధతతో నిజాయితీగా ప్రభుత్వానికి ప్రజలకు సేవలు అందించాలని గుర్తు చేసుకున్నారు రెవెన్యూ పత్రిక నిర్వహించడంలో రాజారావు పాత్ర ఎంతో ఉందని ఆయన కృషి వల్లనే అనేకమైన వ్యాసాలు కథనాలు రాసుకున్నామని అని తెలిపారు ఆయన జీవితాంతం నిజాయితీతో క్రమశిక్షణగా ఆదర్శవంతమైన జీవితం జీవించారని లచ్చిరెడ్డి గుర్తుచేసుకున్నారు రెవిన్యూ వ్యవస్థకు మంచి పేరు తెచ్చిన రాజారావు కుటుంబ సభ్యులకు తాము అండగా ఉంటామని ఈ సందర్భంగా లచ్చిరెడ్డి తెలిపారు

**లచ్చిరెడ్డి కి గరికె ఉపేంద్ర రావు సన్మానం....**

మంగళవారం ఖమ్మం విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి బృందానికి గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు ఆద్వర్యంలో శాలువా బొకేతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఇటీవల మృతి చెందిన పొట్ట పెంజర రాజారావు కుటుంబ సభ్యులను జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి తో కలిసి గరికె ఉపేంద్రరావు, రాష్ట్ర నాయకులు, పరామర్శించి వారికి ఓదార్పును కలిగించారు. అనంతరం లచ్చిరెడ్డి తో కలిసి గరికె ఉపేంద్ర రావు విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గరికె ఉపేంద్రరావు, పాకా రమేష్, శ్రీనివాస్ శంకర్రావు, ప్రేమ్ కుమార్, పాల్ సింగ్, పాండు నాయక్, సలీముద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంతోనే భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం






**-ఖమ్మంలో విలేకరుల సమావేశంలో తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి**

**-ప్రజా ప్రభుత్వంలో భూ సమస్యలు లేని గ్రామాలే మా లక్ష్యం**

**-గ్రామీణ రెవెన్యూ వ్యవస్థ బలోపేతం కోసమే 10,954 మంది జీపీఓల నియామకం**

**-మా ఆత్మగౌరవం కాపాడిన ప్రజా ప్రభుత్వానికి, జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి గారికి రుణపడి ఉంటాం...జీపీఓల రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు**

అక్షర విజేత ఖమ్మం:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువస్తున్న భూ భారతి చట్టంతోనే భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి అసలైన మార్గమని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి అభిప్రాయపడ్డారు. మంగళవారం ఖమ్మం లోని ఎన్ ఎస్ పీ గెస్ట్ హౌస్ లో గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు సారథ్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ–

భూ భారతి చట్టం సమర్థవంతంగా నిర్వహించుకోవడానికి ప్రజా ప్రభుత్వం 10,954 గ్రామ పాలన అధికారుల పోస్టులను మంజూరు చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పూర్తిస్థాయిలో రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ముందడుగు వేస్తోందని లచ్చిరెడ్డి అన్నారు. ప్రధానంగా భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టడంతో పాటు భూ భారతి చట్టం-2025తో రెవెన్యూ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాంది పలికిందని లచ్చిరెడ్డి స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని సుమారు 70లక్షల మంది రైతులకు క్షేత్రస్థాయిలో రైతులకు, ప్రజలకు సేవలందించేందుకు 10,954 మంది గ్రామ పాలన అధికారుల పోస్టులను మంజూరు చేశారని తెలిపారు. పూర్వ వీఆర్వోలు, వీఆర్ఏలను మళ్లీ మాతృసంస్థలోకి తీసుకురావడానికి సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకుని పూర్ వీఅర్వోలు, వీఆర్ ఏ ల కుటుంబాలలో వెలుగులు నింపారని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తొలిసారిగా 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టుల ఏర్పాటు, తహశీల్దార్లు, ఆర్డీఓలు, జేసీలు కొల్పోయిన అధికారాలను భూభారతి చట్టంతో పునరుద్ధరించుకున్నామని లచ్చిరెడ్డి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వీర్యం అయిన రెవెన్యూ శాఖను బలోపేతం చేసినందుకు గాను సీఎం రేవంత్‌రెడ్డికి, రెవెన్యూ మంత్రి శ్రీనివాస్‌రెడ్డికి లచ్చిరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గతంలో జీఓ నం.317తో రాష్ట్రంలో ఉద్యోగులను చిన్నాభిన్నం చేసిన నేపథ్యంలో ఉద్యోగులుగా ఉన్న భార్యాభర్తలకు సైతం చెట్టుకొక్కరికి పుట్టకొక్కరికి పోస్టింగ్ లు ఇచ్చారు. జేఏసీ ఉద్యమ ఫలితంగా స్పౌజ్, మెడికల్, తదితర కోణాలలో ప్రభుత్వం బదిలీలను చేసిందన్నారు. రాష్ట్రంలో కొత్త డివిజన్లు, కొత్త మండలాలలో పోస్టుల మంజూరు, జూనియర్ అసిస్టెంట్ల నుంచి డిప్యూటీ కలెక్టర్లు వరకు పదోన్నతులు సాధించడం, తహశీల్దార్లు, ఆర్డీఓలు, జేసీలు గతంలో కొల్పోయిన అధికారాలను భూభారతి చట్టం-2025తో పునరుద్ధరణ, పూర్వ వీఆర్ఏలు వేరువేరు జిల్లాలకు బదిలీ అయిన వారిని తిరిగి వారి సొంత జిల్లాకు తీసుకురావడం తెలంగాణ రాష్ట్ర అండతో రాష్ట్ర ఉద్యోగ జేఏసీ ఉద్యోగులకు అండగా నిలిచిందని అన్నారు. 10 ఏళ్ల తర్వాత 330 మందిని అధికారికంగా అవుట్‌సోర్సింగ్ టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లుగా నియాకం చేయడం, 670 మంది ఫీల్డ్ అండ్ టెక్నికల్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను ప్రైవేట్ యాజమాన్యం నుండి ప్రభుత్వ కార్పొరేషన్‌కు బదిలీ చేయడం ప్రస్తుత ప్రజాప్రభుత్వం ఉద్యోగులకు మేలు చేసేలా ప్రభుత్వ పెద్దలతో ఒప్పించామని లచ్చిరెడ్డి తెలిపారు. గ్రామ పాలన ఆఫీసర్స్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు మాట్లాడుతూ.. గత చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా వీఆర్వోలు, వీఆర్ఏ లను అన్యాయంగా అర్ధరాత్రి లాటరీ పద్ధతిలో వివిధ శాఖలకు బదిపలీ చేసి ఆత్మాభిమానం దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. లచ్చిరెడ్డి సారథ్యంలో వీఆర్వోలకు పూర్వవైభవం సాధించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు డీఎస్ వెంకన్న, మంగీలాల్, సర్వే విభాగం ఉద్యోగుల సంఘం నాయకులు బుచ్చయ్య, టిజిటీఏ ఖమ్మం, భద్రాద్రి జిల్లా కన్వీనర్ కోట రవికుమార్, టీజీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ పాక, రాష్ట్ర సెక్రటరీ జనరల్ పూల్ సింగ్ చౌహన్, టీజీటీఏ కోశాధికారి శ్రీనివాస్ శంకర్రావు, టిజీటీఏ రాష్ట్ర బాధ్యులు ప్రేమ్ కుమార్,

...ఖమ్మం నగరంలోని ఎన్ ఎస్ పి గెస్ట్ హౌస్ లో మీటింగ్ హాలులో మధ్యాహ్నం 3:00కు ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడమైనది,

**ఈ ప్రెస్ మీట్ లో పాల్గొన్న వారు...**

రెవెన్యూ జేఏసీ చైర్మన్ వి లచ్చి రెడ్డి,టీవీరోవా రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు,

డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరవ కె రామకృష్ణ ,టీజీటా రాష్ట్ర అధ్యక్షులు ఎస్ రాములు ,

టీజీటా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ పాకా ,టీజీటా రాష్ట్ర సెక్రటరీ జనరల్ పూల్ సింగ్ చౌహన్ ,

టీజీటా మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు రాధా మేడమ్ ,

టీజీరస రాష్ట్ర అధ్యక్షులు,భానాల రామిరెడ్డి,టీజీరస రాష్ట్ర ప్రధాన కార్యదర్శిభిక్షం ,

టీజీరస ఏ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు సుజాత చౌహన్

సీసీల ఏ యూనిట్ అధ్యక్షులు రాంబాబు ,సీసీలా ఏ యూనిట్ ప్రధాన కార్యదర్శి చైతన్య

సీసీలా ఏ యూనిట్ కోశాధికారి మల్లేష్ ,

టీజీటీ ఏ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ కోట రవికుమార్,టీవీరోవా జిల్లా అధ్యక్షులు చీమల నాగేంద్ర బాబు, ప్రధాన కార్యదర్శి బంక కృష్ణ, వజ్జ రామారావు, కిషోర్ కుమార్, బాలయ్య, వాంకుడోత్ వెంకటన్న, షేక్ జానీ మియా, పద్దం వెంగళరావు, పాయం వెంకటేశ్వర్లు,హైమత్, బంక భాస్కర్, బాలరాజు, శాంతారావు,%=% వెంకటేశ్వర్లు, నక్క భాస్కర్, కె పాపయ్య, మొదలగున్నవారు పాల్గొన్నారు.

# రేవంత్ ప్రభుత్వంలో పేదలందరికీ సన్నబియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**- కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి**




అక్షర విజేత మునగాల

మునగాల మండల కేంద్రంలో రేషన్ దుకాణంలో సన్న బియ్యం ప్రారంభోత్సవంలో పాల్గొని మండల అధ్యక్షుడు జయపాల్ రెడ్డి మాట్లాడుతూ సన్నబియ్యం ఈ పథకం నిరుపేదలకు వరమని కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానం చేసిన మాట నిలబెట్టుకొని మిగతా గ్యారెంటీలు కూడా త్వరలోనే పూర్తి చేసుకుంటామని పేదల ప్రభుత్వ అంటే కాంగ్రెస్ ప్రభుత్వం అని కొనియాడారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోటేశ్వరరావు మండల సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్ ఉప్పల జానకి రెడ్డి ఉప్పల యుగంధర్ రెడ్డి కాసర్ల బోసు గ్రామ శాఖ అధ్యక్షులు ఈధరావు మండవ శ్రీనివాస్ గౌడ్ చింతకాయల నాగరాజు కాసర్ల వెంకట్ మండవ శ్రీను రామాంజిగౌడ్ తదితరులు పాల్గొన్నారు




# మహనీయుల జయంతి ఉత్సవాల కమిటిని ములుగు జిల్లాలో తక్షణమే ఏర్పాటు చేయాలి.

**-ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగ.**

అక్షర విజేత ములుగు ప్రతినిధి:



ములుగు: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం నిర్వహించు మహనీయులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, భారతదేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గార్ల జయంతి ఉత్సవాల కమిటీ ఏర్పాటు చేసి ఘనంగా ఉత్సవాలు నిర్వహించాలనీ బుర్రి సతీష్ మాదిగ అన్నారు.ములుగు జిల్లా కలెక్టర్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి గార్లకి ములుగు జిల్లాలో ఉండబడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల కోసం పనిచేస్తున్న దళిత సంఘాలకు, ప్రజాసంఘాలకు ప్రజల కోసం నిత్యం శ్రమిస్తున్న దళిత విద్యార్థి మరియు మహిళా సంఘాలకు తక్షణమే పిలిపించి కలెక్టర్ కార్యాలయం లో సమావేశం నిర్వహించి ఉత్సవాల కమిటీ ఎన్నుకోవాలనీ బుర్రి సతీష్ మాదిగ డిమాండ్ చేశారు. బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఉత్సవాలను ములుగు జిల్లాలో ఏ ఒక్క సంవత్సరం కూడా ఘనంగా నివసించిన రోజు లేదు కనుక, ఈ సంవత్సరం ఉత్సవాల సందర్భంగా నైనా మహనీయుల త్యాగాలను కొనియాడుతూ, కళా రూపాలకు సంబంధించిన ప్రోగ్రాం పెట్టి బాబు జగ్జీవన్ రామ్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్రను నాటక రూపంలో ములుగు జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించాలని గౌరవ ములుగు జిల్లా కలెక్టర్ కి, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి గార్లకి విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు.నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి దళిత, గిరిజన సంఘాలకే ఉత్సవాల కమిటీ బాధ్యతలు అప్పగించాలని గౌరవ మంత్రివర్యులు సీతక్కకి బుర్రి సతీష్ మాదిగ విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణకు రేషన్ బియ్యం ఇస్తున్నది మోడీ ప్రభుత్వమే





**-సొమ్మొకరిది - సోకొకరిది.**

**-5 కిలోల బియ్యాన్ని కేంద్రం ఇస్తుంది. కిలో బియ్యాన్ని మాత్రమే రాష్ట్రం పంపిణీ చేస్తున్నది.**

**-ములుగు జిల్లా బిజెపి అధ్యక్షులు సిరికొండ బలరాం.**

అక్షర విజేత ములుగు ప్రతినిధి:

ములుగు జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు జినుకల కృష్ణాకర్ రావు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటు వంటి భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం మాట్లాడుతూ, నరేంద్ర మోడీ కేంద్రంలో ఉన్న ప్రభుత్వం 2014 నుండి, నేటి వరకు దాదాపుగా 11 సంవత్సరాల కాలం వరకు దారిద్ర రేఖకు దిగిన ఉన్న ప్రజలందరికీ దేశవ్యాప్తంగా ఉచిత రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తున్న ప్రభుత్వం భారతీయ జనతా పార్టీ అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నేడు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సన్న బియ్యం ఇవ్వడం చాలా మంచి ఉపయోగకరమని అన్నారు.కానీ ఆ సన్న బియ్యన్ని ఇస్తున్నది కేంద్రంలో ఉన్న పార్టీ భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ ఇస్తు న్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. సొమ్మొకరిది సోకు కోరిది అనే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దొడ్డు బియ్యాన్ని రీసైకిలింగ్ చేసి, దాన్ని సన్న బియ్యంగా తయారుచేసి ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నారని అన్నారు. సంవత్సరానికి 10వేల కోట్ల రూపాయలు తెలంగాణ ప్రజలకు సన్నబియ్యం రూపంలో తెలంగాణ ప్రభుత్వానికి నరేంద్ర మోడీ ఇస్తున్నారని అన్నారు. ములుగు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజలకు కూడా సన్న బియ్యం ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తలేదని అన్నారు. కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ఐదు కిలోల బియ్యాన్ని రాష్ట్ర ప్రజలకు అందిస్తున్నారని అన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం కిలో బియ్యాన్ని మాత్రమే తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అందిస్తున్నారనీ, మొత్తం కలిపి కేంద్రం వాటా 99 శాతం అయితే రాష్ట్రం వాటా ఒక శాతం అని అన్నారు. ఐదు కిలోల బియ్యం ఇచ్చే కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యొక్క చిత్ర పటాన్ని ప్రతి డీలర్ షాపులో ఉంచాలనీ అన్నారు. గొప్పలు చెప్పుకుంటూ కేంద్రం ఇచ్చే నిధులతో రాష్ట్రం ఇక్కడ నడుస్తుందని అన్నారు. ములుగు జిల్లా వ్యాప్తంగా 222 రేషన్ దుకాణాల్లో నరేంద్ర మోడీ చిత్రపటాన్ని తప్పకుండా ఉంచాలని అన్నారు. అదేవిధంగా ప్రతి డీలర్ షాపు దుకాణాల్లో రాష్ట్ర ప్రభుత్వం వాటా ఎంత ? కేంద్ర ప్రభుత్వం వాటా ఎంత ? అనే పట్టికను రూపొందించి ప్రజల కు అందుబాటులో ఉంచాలని అన్నారు. అదేవిధంగా రెండు రోజుల క్రితం హైదరాబాద్ రాజధానిలో హెచ్ సి యు విద్యార్థిని, విద్యార్థులు సెంట్రల్ యూనివర్సిటీ భూములు అన్యా క్రాంతులకు గురవుతు న్నాయని ఆ భూములను రాష్ట్ర ప్రభుత్వం తీసుకో కూడదని ధర్నా చేయడం జరిగింది కానీ, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ధర్నాని విచ్ఛిన్నం చేసి విద్యార్థిని విద్యార్థులు ఇష్టానుసారంగా ప్రవర్తించి పోలీస్ యంత్రాంగం ఆడవారి అని చూడకుండా, జుట్టు పట్టుకొని ఈడ్చుకొని వెళ్లడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ భూములను అమ్మ వద్దని చెప్పింది నువ్వు కాదా అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ జవహర్ లాల్, ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, రాష్ట్ర అధికార ప్రతినిధి గుగులోతు స్వరూప, జిల్లా కోశాధికారి గంగిశెట్టి రాజకుమార్, జిల్లా నాయకులు మండల లవన్ కుమార్, గాధం కుమారస్వామి, జిల్లా కార్యాలయ కార్యదర్శి దొంతిరెడ్డి రవి, ములుగు మండల అధ్యక్షులు రాయించు నాగరాజు, బీజేవైఎం జిల్లా నాయకులు అజ్మీర కిషోర్ నాయక్, లకవత్ రాజ్ కుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలకు.. ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి గారికి ఆహ్వానం

**-ఎంపీ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ కు ఆహ్వాన పత్రం అందజేత.**



అక్షర విజేత ఖమ్మం:

శ్రీ సీతారామ చంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవ సందర్భంగా.. పొంగులేటి యువసేన కమిటీ ఆధ్వర్యంలో పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలం జీళ్ళ చెరువులో ఈనెల 3వ తేదీ నుంచి నిర్వహించనున్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలకు.. విచ్చేయాల్సిందిగా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి గారి క్యాంప్ కార్యాలయంలో.. నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఆహ్వాన పత్రం అందజేశారు. ఎంపీ పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఢిల్లీలో ఉండడంతో.. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ కు ఆహ్వాన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి దృష్టికి.. ఈ విషయాన్ని తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో.టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, నాయకులు పాపా నాయక్, పొంగులేటి యువసేన కమిటీ, కబడ్డీ పోటీల నిర్వాహకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం







## -సన్నబియ్యం పథకం ప్రారంభోత్సవంలో తుంబూరు దయాకర్ రెడ్డి.

అక్షర విజేత ఏదులాపురం మున్సిపాలిటీ :

కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సన్న బియ్యం పథకం మంగళవారం నుంచి ప్రారంభమైంది. ఈ సందర్భంగా పాలేరు నియోజకవర్గంలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి పెద్దతండా, ఖమ్మం రూరల్ మండలం తీర్థాల, నేలకొండపల్లి మండలం మంగాపురం తండా గ్రామాల్లో జరిగిన సన్న బియ్యం పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు బియ్యం పంపిణీ అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమాలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యం పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. ప్రతి పేదవాడు తృప్తిగా భోజనం చేయాలనే సద్దుదేశ్యంతో ఈ పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. లబ్ధిదారులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు నియోజకవర్గాన్ని కొత్త పుంతలు తొక్కిస్తున్నారని పేర్కొన్నారు.

# ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.90.50లక్షలు

## -మంత్రి పొంగులేటి చొరవతో సుడా నుంచి నిధులు మంజూరు.

అక్షర విజేత

ఏదులాపురం మున్సిపాలిటీ:



తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రత్యేక చొరవతో పాలేరు నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి సుడా నుంచి రూ.90.50లక్షల విడుదల అయ్యాయి. ఈ విషయాన్ని సంబంధిత మున్సిపల్ అధికారులు ధృవీకరించారు. ప్రధానంగా వేసవి అధికంగా ఉండటంతో దానిని దృష్టిలో ఉంచుకుని తాగునీరు సమస్య తలెత్తకుండా వాటి పరిష్కారం కోసం రూ.50లక్షలు, మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా ఏర్పడిన డివిజన్ల సుందరీకరణలో భాగంగా డివైడర్ల మధ్య మొక్కల ఏర్పాటుకు రూ.15.50లక్షలు, అదేవిధంగా ప్రజల ఆరోగ్యాన్ని, భద్రతను దృష్టిలో ఉంచుకుని శానిటేషన్, ఎల్ఈడీ వీధిలైట్ల ఏర్పాటుకు రూ. 25లక్షల కేటాయింపు జరిగింది. ఇతర మున్సిపాలిటీలకు ధీటూగా ఏదులాపురం మున్సిపాలిటీని తీర్చిదిద్దేందుకు మంత్రి పొంగులేటి విశేష కృషి చేస్తున్నారని క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు. నిధుల విడుదల పై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుందని ఆయన పేర్కొన్నారు.

# పేదవారికీ కడుపునిండా పౌష్టిక ఆహారం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## -ఇది ప్రజా ప్రభుత్వం పేద ప్రజల మేలుకోరే ప్రభుత్వం

## -దేశంలోనే తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం



అక్షర విజేత వర్ధన్నపేట

వర్ధన్నపేట, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది కానుకగా సన్న బియ్యం పంపిణీ నాన్చనంగా ప్రారంభించారు శ్రీమంతుల తరహాలో పేదలు కూడా సన్న బియ్యం తినాలని ఆలోచనతో దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఈ ప్రజా ప్రభుత్వం సన్న బియ్యం పథకం ప్రారంభించడం జరిగిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు అన్నారు. ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదవా ఈ సన్న బియ్యం పథకాన్ని రద్దు చేయలేరని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేర్ నాగరాజు అన్నారు.మంగళవారం వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నం బియ్యం పథకాన్ని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ రాయల నాగేశ్వర్ రావు,వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణితో కలిసి ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,మంత్రి ఉత్తమ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేదవారి ఇంటికి సన్నబియ్యం చేరాలన్న గొప్ప సంకల్పంతో చారిత్రాత్మక పథకానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని,ఉగాది, రంజాన్ పండుగల శుభ సందర్భంగా పేదవారికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం అందజేసే కార్యక్రమాన్ని ఇటీవల ముఖ్యమంత్రి ప్రారంభించారన్నారు.పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న గొప్ప ఆలోచనతో సన్నబియ్యం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని,రాష్ట్రంలోని 3 కోట్ల 10 లక్షల మందికి ఆరు కిలోల సన్నబియ్యం అందజేస్తు అందుకు ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చయినా ప్రభుత్వమే భరిస్తుందన్నారు.వర్ధన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 2,70,148 మంది ప్రజలకు ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం అందిస్తున్నట్టు తెలిపారు.పేదలు దొడ్డు బియ్యం తినలేరు.పీడీఎస్ బియ్యాన్ని మిల్లర్లు,దళారులు సైక్లింగ్ చేస్తున్నారు.ఈ నేపథ్యంలోనే ప్రతి పేదవారి ఇంట ప్రతిరోజూ పండుగ జరగాలన్న ఆలోచనతో, పేద వారి కడుపు నింపాలన్న లక్ష్యంతో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించాం.ఈ గడ్డ మీద నుంచి ప్రారంభించిన పథకాన్ని పౌర సరఫరాల శాఖ ద్వారా పకడ్బందీగా అమలు చేసి పేదవారికి అండగా ఉంటామన్నారు.దేశంలోనే అత్యధికంగా వడ్లను పండించిన రాష్ట్రంగా తెలంగాణ చరిత్రలో నిలిచిందని,ఈసారి యాసంగిలో కూడా అత్యధికంగా దిగుబడి వచ్చే పరిస్థితి ఉంది,రైతుల శ్రమ ఎక్కడికీ పోదు,ప్రభుత్వం ఏర్పడిన 10 నెలల్లో 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల మేరకు రుణమాఫీ చేశాం,మొదట్లోనే 7,625 కోట్ల మేరకు రైతు భరోసా చెల్లించాం,రైతు భరోసా 10 వేల నుంచి 12 వేలకు పెంచిన గొప్ప ప్రజా ప్రభుత్వం అన్నారు.రైతులు పండించిన ప్రతి చివరి గింజా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది,సన్నవడ్లు పండిస్తే 500 బోనస్ ఇస్తామని రైతులను ప్రోత్సాహకాలు అందిస్తున్న గొప్ప ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం అన్నారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి,మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భానుప్రసాద్,నాయకులు మహమ్మద్ చోటే,పోశాల వెంకన్న గౌడ్,గుంటి కుమారస్వామి,కొండ ఉపయోగం,అనిమిరెడ్డి కృష్ణారెడ్డి,ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు,అధికారులు,గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.



# జై బాపు జై భీం జై సంవిధాన్ యాత్రను విజయవంతం చేయండి





## -18వ డివిజన్ శ్రీ రామ్ హిల్స్ నుండి ప్రారంభం.

## -జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవ్ రెడ్డి భవన్ లో జై బాపు! జై భీమ్!! జై సంవిధాన్!!! యాత్ర పై 1 టౌన్ కార్పొరేటర్ల మరియు ముఖ్య కార్యకర్తల సమావేశం.

అక్షర విజేత ఖమ్మం:

బుధవారం ఉదయం 09:00 గంటలకు ఖమ్మం నియోజకవర్గ , ఖమ్మం నగరం లోని శ్రీ రామ్ హిల్స్ నుండి జరిగే జై బాపు! జై భీమ్!! జై సంవిధాన్!!! యాత్రను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పిలునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఖమ్మం నగరపాలక పరిధిలోని 60 డివిజన్ లలో ఉన్న కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు,కాంగ్రెస్ కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు బూత్ లెవెల్ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు పాల్గొని రాహుల్ గాంధీ ఆలోచన విధానాన్ని ఈ దేశానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ, అలాగే కాంగ్రెస్ పార్టీ స్వతంత్ర సమరయోధుల పోరాట యోధులు కృషిని త్యాగాన్ని ప్రతి బూత్ లెవెల్ లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ రాబోయే తరాలకు ఈ దేశం సువర్ణ అక్షరాలతో లిఖించబడిన వారిపేర్లు మనుగడ ఉండాలని ఒక సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ భావించి ధృడ సంకల్పంతో, ఈనాడు బిజెపి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా రాజ్యాంగ సూక్తులకు వ్యతిరేకంగా పనిచేస్తున్న తీరును ప్రజలకు వివరించాలని తద్వారా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎలాగైతే సువర్ణ పరిపాలన అందించాలనుకుంటుందో అది ప్రజలకు తెలియజేస్తూ రాహుల్ గాంధీ నాయకత్వాన్ని వారి ఆలోచన విధానాన్ని అంబేద్కర్ ఐడియాలజీని గాంధీ ఐడియాలజీని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు అదేవిధంగా గ్రామ లెవల్లో మున్సిపాలిటీ లెవెల్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి బూతులో ప్రతి డివిజన్లో కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలను ఈ రాష్ట్రాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం ఏ రకంగా అయితే నయవంచన చేసుకొని దుర్మార్గపు పాలనందించిందో దాన్ని ప్రజలకు తెలియజేస్తూ ఈనాడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను ప్రజలకు వివరిస్తూ అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఇచ్చే విధానాన్ని ప్రజలకు తెలియజేయాలని దీనికి ప్రతి ఒక్క కార్యకర్త కంకణ బద్ధుడై పని చేయాలని ఎఐసిసి సందేశాన్ని టిపిసిసి ఆదేశాన్ని తూచా తప్పకుండా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ తరపున జిల్లాలో ప్రతి మారుమూల గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రచారం జరగాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో పాటు నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటి మేయర్ ఫాతిమా ముక్తార్ జోహార, కార్పొరేటర్లు కమర్తపు మురళీ,మండడపు లక్ష్మీ మనోహర్, పాకాలపాటివిజయ నిర్మలశేషగిరి, ఆళ్ల నిరిష అంజిరెడ్డి, చామకూరి వెంకటనారాయణ, అలియా,మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, మదూరి సైదారావు, వాసిం, పాషా, సంపటం నరసింహరావు, దాసరి పూర్ణ ,ఊరుకొండ చంద్రిక, గౌస్ పాషా,దారమల్ల భాస్కర్, బో లికొండ శ్యామల,కొమ్మినేని శివరామ్, కొలిపొంగు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ యూనివర్సిటీ పూర్వ విద్యార్థుల రజతోత్సవ వేడుకలు.





## -ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ పింగళి నరసింహ రావు .

## -అపురూపంగా అపూర్వ ఆత్మీయ సమ్మేళనం

## -ఆత్మీయతను చాటుకున్న సస్నేహబంధం..

## -గురువులను గుర్తు చేసుకుంటూ గురుభక్తికి చాటుకుంటూ శాలువాతో సత్కరించి మేమెంటో అందజేసిన పూర్వ విద్యార్థులు...

## -సంవత్సరాలు గడిచిన తరగని తరగతి స్నేహం చెరగని జ్ఞాపకాలు..

అక్షర విజేత/ మేడిపల్లి

కాకతీయ యూనివర్సిటీ వరంగల్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ 1997-1999 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థుల రజతోత్సవ ఆత్మీయ సమ్మేళనం స్థానిక లిపినో కేఫ్ రిసార్ట్ లో కనుల పండుగగా నిర్వహించబడింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ పింగళి నరసింహ రావు విచ్చేశారు.

ఈ కార్యక్రమంలో స్వర్గస్తులైన గురువులు కీర్తిశేషులు జనార్ధన్ రావు భాస్కర్ రావు అదే విధంగా మా సహచర పూర్వ విద్యార్థి శ్రీనివాస్ గౌడ్ మొదలైన వారి గురించి శ్రద్ధాంజలి ఘటిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది . కార్యక్రమంలో పూర్వ విద్యార్థులందరూ కూడా నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ తరగతి స్నేహం ఎంత గొప్పదో 25 సంవత్సరాలు గడిచిన మనమందరం కలవడం తరగని స్నేహానికి నిదర్శనం. మేము ఇలా కలవడానికి మా స్నేహం ఎంత గొప్పదో... మేము ఈరోజు ఉన్నత స్థాయిలో ఉద్యోగ రాజకీయ న్యాయవాద వ్యాపారాలలో స్థిరపడడానికి ఎదగడానికి గురువులు నేర్పిన క్రమశిక్షణ అంకితభావం మాకెంతో దోహదపడినాయని గురుభక్తిని చాటుకోవడం జరిగింది..కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ పింగళి నరసింహారావు ఉపన్యసిస్తూ మీ బ్యాచ్ తో నాకెంతో అనుబంధం ఉందని నా కెరియర్ కూడా మీ బ్యాచ్ తోటి ప్రారంభమైందని అందుకని మీ పూర్వ విద్యార్థులందరూ కూడా 25 సంవత్సరాలు గడిచినా కూడా మీ అందరితో అపూర్వమైన అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ చాలా సంతోషంగా ఉందని తెలిపారు..పూర్వ విద్యార్థులందరూ కూడా ఇకనుండి ప్రతి సంవత్సరం కూడా మన స్నేహ బంధాన్ని గుర్తు చేసుకుంటూ ఆత్మీయ సమ్మేళనం నిరంతరం నిర్వహించుకోవాలని వేదిక ద్వారా నిర్ణయం తీసుకోవడం జరిగింది..ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులందరూ కూడా ఎంతో ఉత్సాహంగా సంతోషంగా ఉల్లాసంగా ఉపన్యాసాలు ఆటలు పాటలు డ్యాన్సులతో నిర్వహించడం జరిగింది..వచ్చే సంవత్సరం కాకతీయ యూనివర్సిటీ క్యాంపస్ కళామతల్లి సరస్వతి దేవి ఒడిలో నిర్వహించుకోవాలని నిర్ణయించుకున్నాము..నేను కూడా ఈ కార్యక్రమంలో ఒక విలేకరిగా పూర్వ విద్యార్థిగా పాల్గొని అదృష్టం రావడమే కాకుండా మా గురించి నేను రాసుకుని అవకాశం లభించడం చాలా సంతసంతోషిస్తున్నాను.